



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 200 వెల : 4 సోమవారం 07 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## నేడు మరోసారి ఢిల్లికి సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్ర మంత్రులతో భేటీ
- ఏఐసీసీ పెద్దలతో సమావేశం

**హైదరాబాద్, జులై 06:** రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు, సమాలోచనలు జరిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మరోసారి ఢిల్లి వెళ్లనున్నారు. అలాగే పార్టీ సంస్థాగత అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు ఏఐసీసీ పెద్దలతోనూ సమావేశమై చర్చించనున్నారు. ప్రభుత్వ పదవులకు సంబంధించి ఇటీవల తీసుకున్న మంత్రిమండలి నిర్ణయాలు, తదనంతర చర్యలు, పార్టీ పదవుల నియామకాల జాబితాపై ఈ సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమాలోచనలు జరిపి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉండనున్నారు.

# బీజేపీ, నితీశ్‌కుమార్ బీహార్‌ను నేరాలకు అడ్డాగా మార్చారు

- రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జులై 06:** బీజేపీ పైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీఆగ్రహం వ్యక్తంచేశారు. బీహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. నితీశ్ కుమార్, బీజేపీ కలిసి రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చాయని మండి పడ్డారు. ఇప్పుడు బీహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో ఉందని, రాష్ట్రంలో నేరాలు జరగడమ నేది సాధారణంగా మారిపోయిందని రాహుల్‌గాంధీ విమర్శిం చారు. నేరాలను నిర్మూలిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటు వేయొద్దని సూచించారు. దారుణాలను, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతివైపు అడుగులు వేసే సమయం బీహార్‌కు వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వ మార్పు కోసమేగాక రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయనే విషయాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.కాగా పట్నాలోని గాంధీమైదాన్ ఠాణా పరిధిలోగల రామ్‌గులాం చౌక్ పనాష్ హోటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణహత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో తన ఇంటికి చేరుకున్న ఆయన కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో ఖేమ్కా అక్కడికక్కడే మృతిచెందాడు.ఈ హత్య బీహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై ఆర్జేడీ కీలక నేత తేజస్వి యాదవ్ స్పందించారు. దుండగులు గోపాల్ ఖేమ్కాను పట్నా నడిబొడ్డున హత్యచేస్తే.. అక్కడికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని విమర్శించారు. ఆరేళ్ల క్రితం వ్యాపారవేత్త ఖేమ్కా కుమారుడిని ఇదేవిధంగా హత్యచేస్తే ఇప్పటికీ ఆ హంతకులను అరెస్టు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.



## సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో ఘర్షణ వాతావరణం

- నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, జులై 06:** రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాలు ప్రపంచంలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రస్తుతం ఏ సమయంలోనైనా యుద్ధానికి దారి తీసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నాగ్‌పూర్‌లో ఆదివారం జరిగిన 'బియాండ్ బోర్డర్స్' అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ద అగ్రరాజ్యాల నియంతృత్వం, నిరంకుశత్వం కారణంగా సమన్వయం, సామరస్యం, ప్రేమ కనుమరుగవుతున్నాయన్నారు. నేడు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఘర్షణపూరిత వాతావరణ ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య

మిగతావి 2లో

## డేంజర్‌లో శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు

- కొత్తవి ఏర్పాటు చేయకుంటే తుంగభద్ర గతే : కన్నయ్య నాయుడు



వివరాలు 2లో



## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్


- మా'స్టార్స్'.. మీకు హేట్సాఫ్

**విజయవాడ జూలై 06:-** ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తూ.. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చుదిద్దుతోంది ఏపీ ప్రభుత్వం. అయితే కొందరు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తూ అక్కడే క్వాలిటీ ఎడ్యుకేషన్

మిగతావి 2లో

## పేదల ఇంటి కలకు బాసటగా ఇందిరమ్మ ఇళ్లు

- లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జులై 06:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గృహ హక్కును హామీగా ఇచ్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా గృహావసరానికి ఎదురుచూసిన పేదల కలలకూ ఈ రోజు ఆరంభమైందని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు పేదల అభ్యున్నతిని పదే పదే వాయిదా వేసినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి బలహీనతలను గుర్తించి న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందన్నారు. పేదలకు ఇంటి ఆశ ఎక్కువ కాదని భావించిన గత పాలకుల వైఖరికి విరుద్ధంగా, తమ ప్రభుత్వం నిజమైన మార్పును తీసుకొచ్చిందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లు వెచ్చించడం దేశ వ్యాప్తంగా ఒక మైలురాయిగా నిలుస్తుందని భట్టి వివరించారు. మొదటి దశలో నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఇందులో మధిర నియోజకవర్గం పెద్ద స్థాయిలో లబ్ధి పొందుతుందని తెలిపారు. ఇది ప్రజల జీవితాల్లో గౌరవభరితమైన మార్పును తీసుకువస్తుందన్నారు.భట్టి విక్రమార్క తమ ప్రభుత్వ సంక్షేమ శ్రేణి గురించి మాట్లాడుతూ, రేషన్ బియ్యం, రూ.500 గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ,

మిగతావి 2లో

## రైతులపై బావబామర్దుల కపట ప్రేమ

- వరి వేస్తే ఉరి అన్నది ఎవరు?
- పంట నష్టపరిహారం ఎప్పుడైనా చెల్లించారా?:మంత్రి తుమ్మల
- మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావులను నిలదీసిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జులై 06:** బిఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. వరి వేస్తే ఉరి అన్నది ఎవరు ? పంటనష్ట పరిహారం ఎప్పుడైనా చెల్లించారా? అని మంత్రి తుమ్మల ఆదివారం ఒక ప్రకటనలో నిలదీశారు. బావబామర్దుల తీరు చూస్తే వారు తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నట్లు స్పష్టమవుతుందన్నారు. నిరాధారమైన ఆరోపణలతో వారు రైతాంగాన్ని తప్పుదోవపట్టించే చర్యలను రైతన్నలు ఎప్పటికీ గుర్తించరని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ మొట్టమొదటి ప్రాధాన్యత అని, దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతావి 2లో



వివరాలు 2లో

## రేవంత్ పాలనలో ఎరువులకూ కరవే.. కెటిఆర్




వివరాలు 2లో

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..

## గురుదక్షిణగా చంద్రబాబుకు 65 టిఎంసిలు..

- రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఫైర్
- ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం
- తక్షణమే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి
- పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు
- ఇవ్వాలి మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, జులై 06:** కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు విమర్శించారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మీద, బిఆర్ఎస్ మీద కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి లక్షలాది ఎకరాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. వారం పది రోజుల్లో ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలని, కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ నాయకత్వంలో కదులుతామని, అన్ని జిల్లాల రైతులతో వెళ్లి

మిగతావి 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

### సూపర్ పవర్ దేశాల నియంతృత్వంతో

# ఘర్షణ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధాలు జరుగుతున్నాయని.. ఏ సమయంలోనైనా యుద్ధం లాంటి పరిస్థితి తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ఆయన ప్రశంసించారు. భారత్ బుద్ధుడి భూమి అని, ఇది ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి సందేశాన్ని అందించిందని పేర్కొన్నారు. యుద్ధ సాంకేతికత ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ట్యాంకులు, సాంప్రదాయ విమానాలు ఉపయోగం తక్కువగా ఉందని.. అయితే మిస్సైల్స్, డ్రోన్‌ల వంటి ఆధునిక ఆయుధాలు ఎక్కువగా ఉపయోగపడుతు న్నాయని తెలిపారు. ఇప్పుడు మిస్సైల్స్‌ను జనవాసాలపై వేస్తున్నారని.. దాంతో మానవాళి రక్షించడం కష్టమవుతుందన్నారు. ఇది ప్రప ంచ స్థాయిలో చర్చించాల్సిన తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్స్

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తుందని భావిస్తున్నారు. ఇలాంటి అనుమానాలను పటాపంచలు చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఆదర్శంగా నిలిచారు. టీచర్ల చొరవపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశాడు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలని కోరే మీరు, మీ పిల్లల్ని కూడా అదే పాఠశాలల్లో చేర్పించడం ఆదర్శనీయం అని లోకేష్ అన్నారు. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైనవ ని గవర్నమెంట్ స్కూళ్లలో చదివిన మీ పిల్లలు సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణలు. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు జడ్పీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బొంతు మధుబాబు, పంగిడిగూడెం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు బాబూ రాజేంద్రప్రసాద్, సోమ రాజుచెరువు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వీరవా సరపు బాలకరుణా కరరావులకుఅ భినందనలు తెలియజేస్తున్నాను అని వెల్లడించారు.

## పేదల ఇంటి కలకు బాసటగా ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళల కోసం వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాల్లో ఇప్పటికే 93 లక్షల కుటుంబాలకు ఈ పథకాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

## డేంజర్‌లో శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు

### - కొత్తవి ఏర్పాటు చేయకుంటే తుంగభద్ర గతే : కన్నయ్య నాయుడు

**శ్రీశైలం జులై 06:** శ్రీశైలం ) పదో గేటు నుంచి నీరు లీకేజ్ అవుతున్న నేపథ్యంలో నేడు శ్రీశైలం ప్రాజెక్ట్ ను గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు పరిశీలించారు. . ఆనకట్ట రేడియల్ క్రస్ట్‌గేట్ల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన పదో నంబర్ గేట్ ద్వారా వచ్చే లీకేజీ వల్ల ఇబ్బందేమీ లేదన్నారు. గేటు నుంచి నీటి లీకేజీ 10శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. రేడియల్ క్రస్ట్ గేట్లకు క్రమం తప్పకుండా పెయింటింగ్ వేయాలని సూచించారు.మరో ఐదేళ్లకైనా రేడియల్ క్రస్ట్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కొత్త గేట్లు ఏర్పాటు చేయకపోతే తుం గభద్ర పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ఆనకట్ట నుంచి 60 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని, దాని వల్ల శ్రీశైలం ఆనకట్టకు ప్రమాదం లేదన్నారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ ల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన అధికారులకు సూచించారు.

## ప్రయాణికులకు శుభవార్త.. ద.మ. రైల్వే కీలక నిర్ణయం

**హైదరాబాద్, జులై 06:** ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్తను అందించింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు 48 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. జూలై 9వ తేదీ నుంచి సెప్టెంబర్ 25 వరకూ వివిధ రోజుల్లో ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయి. తిరుపతి నుంచి హిసార్ మధ్య బుధ, ఆదివారాల్లో 12 ప్రత్యేక రైళ్లు, కాచిగూడ నుంచి తిరుపతి మధ్య ప్రతి గురు, శుక్రవారాల్లో 8 ప్రత్యేక రైళ్లు, నరసాపూర్ నుంచి తిరువణ్ణమలైకి మధ్య బుధ, గురువారాల్లో 16 ప్రత్యేక రైళు నడవనున్నాయి. ఈ రైళ్లకు అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయం కూడా కల్పించినున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రైళ్ల వివరాలను దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్‌లో పొందుపరిచామని తెలిపారు.

### రైతులపై బావబామర్దుల

# కపట ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలనే కోటి మూడు లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమా నికి ఖర్చు చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామని ఆయన వివరించారు. తమ ప్రభుత్వంలో రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు అందుతున్నాయని, పల్లెల్లో సంతోషం వెల్లివిరుస్తుంటే బిఆర్ఎస్ నాయకుల కళ్ళల్లో కారం కొట్టినట్లుగా ఉందన్నారు. **నాడు రైతుబంధు లేదు రుణమాఫీ లేదు** ధనిక రాష్ట్రంగా ఉన్న కాలంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు దఫాలుగా, రుణమాఫీ 2018 మొత్తాన్ని ఆఖరి సంవత్సరంలో ఎన్నికల ముందు సగం మందికి చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మంత్రి తుమ్మల ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లు ఒకేదఫా రుణమాఫీ చేసి 25 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు బంధు తో పాటు గత రెండు పంట కాలాలలో రూ.13,500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు. ఇటీవల తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుభరోసా నిధులు జమ చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తుచేశారు. **పోర్టల్‌లో ఎరువుల నిల్వలు** రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందంటూ అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్ నేతలు ఆరితేరారని, కేంద్ర ప్రభుత్వం పోర్టల్‌లో ఎరువుల నిల్వల వివరాలు చూసుకుని మాట్లాడాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆగస్టు మాసానికి సరిపడా ఎరువులను ముందుగానే సరఫరా చేయాలని తాము కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రానున్న రోజులలో అంటే ఎరువుల వినియోగము అధికంగా ఉండే పంటకాలంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించలేమన్న ఒకే ఒక్క కారణం తో ముందు జాగ్రత్తగా కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సకాలం లో సరఫరా చేయమని అడుగుతున్నామని వివరించారు. **ఆర్థిక ఇబ్బందులున్న రైతు ప్రాధాన్యత** రైతులకు సంబంధించిన ప్రతి విషయానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఆర్థికపరంగా ఎన్ని సమస్యలున్నప్పటికీ హామీలన్నిటిని నిర్దిష్ట సమయంలోనే అమలు చేస్తూ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. **కేంద్ర పథకాల మోకాలడ్డింది ఎవరు** కేంద్ర ప్రభుత్వ పథకాలకు బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్లలో రాష్ట్రం వాటా చెల్లించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రాకుండా అడ్డుకున్నది ఎవరని మంత్రి తుమ్మల ప్రశ్నించారు. మీరు చేసిన అరకొర రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనమైన చేకూరిందా ? రైతు బంధు డబ్బులను రెండున్నర నెలల లోపు ఎప్పుడైనా ఇచ్చారా ? రైతుబంధు పేరుతో మీరు ఎగొట్టిన పథకాలు ఎన్ని ? గత ఐదు సంవత్సరాలలో పంట నష్టపరిహారం రైతులకు ఎప్పుడైనా చెల్లించారా ? యాంత్రికరణ పథకానికి తూట్లు పొడిచింది మీరు కాదా ? పచ్చి రొట్ట విత్తనాల సబ్సిడీలను కూడా బకాయిలు పెట్టింది మీరు కాదా ? అని మంత్రి తుమ్మల మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావును నిలదీశారు.

### గురుదక్షిణగా చంద్రబాబుకు

# 65 టిఎంసిలు..

(మొదటి పేజీ తరువాయి)

కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది.. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులు తాం..వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతామని ఉద్ఘాటించారు. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కెసిఆర్ చెప్పారని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని విడిచిపెట్టం అని, ప్రజాశక్తిలో ఉన్న బలం ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ నేతలతో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ,నీళ్ల విలువ తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే ఆ నీళ్లను మలుపుకునే ప్రతి అవకాశాన్ని ఉపయోగించు కుంటారని, నీళ్ల విలువ తెలియని నాయకులు పాలకులుగా ఉండటం వల్ల తెలంగాణ ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని అన్నారు. **ఈసారి కూడా ఆంధ్రకు నీళ్ళొదిలే ప్రయత్నం** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణాలో అతి తక్కువ నీళ్లు వాడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీష్‌రావు తెలిపారు. చంద్రబాబుకు గురుదక్షిణ కింద 65 టిఎంసిలను రేవంత్ రెడ్డి ఎపికి ధారా దత్తం చేశారని ఆరోపించారు. కృష్ణ నీళ్లను ఆంధ్రకు వదిలిపెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని విమర్శించారు. చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న చీకటి ఒప్పందం ఏంటి..? అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించి ఆంధ్రలో మూడో పంటకు నీళ్లు వదిలారని, ఈసారి కూడా ఆంధ్రకు నీళ్ళొదిలే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు మోటర్లు ప్రారంభించక పోతే వేలాదిమంది రైతులతో ప్రాజెక్టు వద్దకి వెళ్లి మోటర్లు ఆన్ చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పదే పదే పాలమూరు బిడ్డ అని పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, కానీ పాలమూరు రైతుల కడుపు కొడుతున్నారని విమర్శించారు. శ్రీశైలంలో వరద 36 రోజుల కిందనే శ్రీశైలంలో వరద వచ్చిందని, ఇన్ని రోజులైనా ఇప్పటివరకు కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయలేదని పేర్కొన్నారు. **రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు** కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మంచి వర్షాలు పడుతున్నాయని, మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు విత్తనాలు వేసే పరిస్థితి లేదని, వేసిన విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేదని తెలిపారు. చాలాచోట్ల ప్రాజెక్టుల కింద నారుమడ్లు పొయ్యాలా..వద్దా..అని ఆలోచిస్తున్నారని అన్నారు. భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటుతున్నాయని, వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సాగునీటికే కాదు పలు జిల్లాల్లో త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మంచి వర్షాలు కురవడం వల్ల కృష్ణ, గోదావరి నదుల్లో మే నెలలోనే వరదలు వచ్చాయని, ఈ వరదను ఒడిసి పట్టి రిజర్వాయర్లు, చెరువులు, చెక్ డ్యాములు నింపుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్విచ్ఛాఫ్ మోడ్‌లో ఉందని, నీళ్లను ఒడిసిపట్టడంతో నిర్లక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాలం కాకపోయినా, వర్షం పడకపోయినా కృష్ణ, గోదావరి వరద నీళ్లను ఒడిసి పట్టుకుంటే రెండు పంటలకు నీరందించే అవకాశం ఉందని తెలిపారు. ఎక్కడికక్కడ ప్రాజెక్టులలో మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు, చెక్ డాములు, చెరువులు నింపుకునే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రులు బిఆర్ఎస్‌పై బురద జల్లడంలో పోటీపడుతున్నారని, తమపై నీలాప నిందలు వేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.రిజర్వాయర్లు ఉన్నాయని పేర్కొన్నారు. నీళ్లు ఎత్తుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటి..? అని ప్రశ్నించారు. ఈ రిజర్వాయర్లలో నీళ్లు నింపి పెట్టుకుంటే లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండే అవకాశం ఉంటుందని తెలిపారు. **ఎన్‌డిఎస్‌ఎ ఒక కాళేశ్వరం పైనే పనిచేస్తుందా?** మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉందని, నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడిగారు. ఇప్పుడు కాళేశ్వరం మోటర్లు ప్రారంభిస్తే 15 జిల్లాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. వెంటనే కాళేశ్వరం మోటర్లు ప్రారంభించి రిజర్వాయర్లు నింపి రైతులకు మొదటి పంటకు నీళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కింద రైతులు నారుమళు పోయాలా.. వద్దా అనే అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోందని నిలదీశారు. కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మత్తులు చేయమంటే ప్రభుత్వం 19 నెలల నుంచి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మేడిగడ్డకి మరమ్మత్తులు చేయాలని, కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి నీళ్లు ఎత్తిపోసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు. ఎన్‌డిఎస్‌ఎ దేశం మొత్తం పనిచేస్తుందా.. ఒక కాళేశ్వరం పైనే పనిచేస్తుందా? అని ప్రశ్నించారు. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డిఎస్‌ఎ ఎందుకు పోలేదని ప్రశ్నించారు.ఐదు రోజుల్లో తెలంగాణకు వచ్చి నివేదికలు ఇస్తారు కానీ ఐదు సంవత్సరాలైనా పోలవరం విషయంలో స్పందించరని అన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి బంధానికి ఇది నిదర్శనం అని ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్ కలవకపోతే ఎస్ఎల్‌బిసి కుప్పకూలి దాని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారితే ఎందుకు ఎన్‌డిఎస్‌ఎ వెళ్లలేదని నిలదీశారు. ఎన్‌డిఎస్‌ఎ పేరుతో కాళేశ్వరం విషయంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారని అడిగారు. ఎస్ఎల్‌బిసికి ఒక న్యాయం కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఒక న్యాయమా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగటు రైతుగా ఆలోచించి మేడిగడ్డతో సంబంధం లేకుండా మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్షయ పాత్ర లాంటిదని, దాన్ని తక్కువ చేసి చూపించడం, కాళేశ్వరాన్ని పక్కకు పెట్టి రాజకీయాలు చేయాలని మీరు అనుకుంటే రైతులు క్షమించరని హరీష్‌రావు అన్నారు. **కెటిఆర్ చర్చకు రమ్మంటే.. రేవంత్ ఢిల్లీకి వెళుతున్నారు** రైతుల సంక్షేమంపై మంగళవారం(జులై 8) కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిని చర్చకు రమ్మన్నారని ఆయన ఢిల్లీకి వెళుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. తన సవాల్ గురించి ఏమైనా అంటే ఢిల్లీలో ఉన్నా చెప్పొచ్చని అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## రేవంత్ పాలనలో ఎరువులకూ కరవే.. కెటిఆర్



**హైదరాబాద్,జులై 06:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు . రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. . కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరవు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై కేటీఆర్ ట్విట్ చేశారు.ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సిగాచీ పేలుడు ఘటనలో మరొకరు కన్నుమూత

### • 41కి చేరిన మృతుల సంఖ్య



**పటాన్ చెరు,జులై 06:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ ఆదివారం మృతి చెందారు. దీంతో ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు.కాగా, మరోవైపు, శిథిలాల కింద లభించిన మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి

## తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు..

### • హెచ్చరించిన ఐఎండీ



**హైదరాబాద్, జులై 06:** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో

# ములుగు పోలీస్ స్టేషను పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా

## కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన వెంకటాపూర్ మండల స్థాయి ముఖ్య నాయకులతో సమావేశం




**ములుగు (వెంకటాపూర్ )ప్రతినిధి జూలై 06 :** ఈ సమావేశంలో, వెంకటాపూర్ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు తేది 07-07-2025 రోజున తమ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమతి కోరిన విషయం తెలియజేశారు. అయితే, అదే రోజున ములుగు జిల్లాలో మంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, శాంతి భద్రతల దృష్ట్యా ఇరు పార్టీల నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేమని వారికి స్పష్టంగా తెలియజేయబడింది.కానీ, ఎవరైనా పోలీసు అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించిన పక్షంలో, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇరు పార్టీల నాయకులకు తెలియజేయడమైనది.ఇందులో భాగంగా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఇరు పార్టీల నాయకులను కోరడమైనది.

# కూకట్ పల్లి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.వి.సుబ్బారావు కు శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, జూలై 06, :** కూకట్ పల్లి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.వి.సుబ్బారావు ని మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గా గిరిష్ కుమార్ లను ఆదివారం ఐ.యన్.టి. యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సత్కరించి పూల బోకెతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భం గా సీఐ మాట్లా డుతూ శాంతి భద్రతల విషయం లో ముక్కుసూటి గా పనిచేస్తానని అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.యన్.టి.యు.సి నాయకులు జక్కుల అశోక్, జగన్,పాషా, రమేష్ పాటిల్,కర్క మహేష్,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మీరు రోజూ వాడే ఉప్పుకు బదులుగా ఈ బ్లాక్ సాల్ట్‌ను వాడి చూడండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



బ్లాక్ సాల్ట్.. దీన్నే హిందీలో కాలా నమక్ అంటారు. దక్షిణ ఆసియాకు చెందిన చాలా మంది బ్లాక్ సాల్ట్‌ను వంటల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. చాట్స్, సలాడ్స్, ఇతర శాకాహార వంటకాల్లో బ్లాక్ సాల్ట్‌ను ఎక్కువగా వాడుతారు. అయితే ఆయుర్వేద ప్రకారం బ్లాక్ సాల్ట్ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇది పలు రకాల వ్యాధులకు మెడిసిన్‌లా పనిచేస్తుంది. మీరు రోజూ వాడే సాధారణ తెల్ల ఉప్పుకు బదులుగా బ్లాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బ్లాక్ సాల్ట్‌ను వాడడం వల్ల జీర్ణాశయంలో జఠరాగ్ని పెరుగుతుంది. ఇది ఆల్కలైన్ గుణాలను కలిగి ఉంటుంది. బ్లాక్ సాల్ట్‌లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. కనుక పొట్టలో ఏర్పడే అసిడిటీని తగ్గిస్తాయి. లివర్‌లో పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. అలాగే కొవ్వులో కరిగే విటమిన్లను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తాయి.మలబద్దకానికి చెక్..బ్లాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గుతాయి. మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, సలాడ్స్ వంటి వాటిలో కలిపి బ్లాక్ సాల్ట్‌ను చాలా సులభంగా తీసుకోవచ్చు. ఈ ఉప్పులో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఉప్పును ఆహారంలో భాగం చేసుకుంటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్లాక్ సాల్ట్‌లో సోడియం క్లోరైడ్ ఉంటుంది. కానీ సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువగా ఉంటుంది. అందువల్ల సాధారణ ఉప్పు కన్నా బ్లాక్ సాల్ట్ మనకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే కిడ్నీలపై భారం పడుతుంది. దీంతో శరీరం వాపులకు గురవుతుంది. ఈ సమస్యలు రావొద్దంటే బ్లాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.హైబీపీ ఉన్నవారికి..హైబీపీ ఉన్నవారిని ఉప్పు అధికంగా తినొద్దని చెబుతుంటారు. అయితే అలాంటి వారు సాధారణ ఉప్పుకు బదులుగా బ్లాక్ సాల్ట్‌ను వాడవచ్చు. ఇందులో సోడియం పరిమాణం తక్కువ కనుక బీపీ పేషెంట్లకు మేలు చేస్తుంది. అయితే ఉప్పు ఏదైనా ఉప్పే కనుక బ్లాక్ సాల్ట్‌ను కూడా హైబీపీ ఉన్నవారు తక్కువ మోతాదులోనే తినాలి. కానీ ఆరోగ్యకరమైనది కనుక బీపీ పేషెంట్లు తెల్ల ఉప్పుకు బదులుగా నల్ల ఉప్పును వాడితే మేలు జరుగుతుంది. బ్లాక్ సాల్ట్‌లో ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం వంటి మినరల్స్ ఎన్నో లభిస్తాయి. సాధారణ ఉప్పులో ఇవి ఉండవు. కనుక పోషకాహార లోపంతో బాధపడుతున్న వారికి బ్లాక్ సాల్ట్ ఎంతగానో మేలు చేస్తుంది. బ్లాక్ సాల్ట్‌లో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుకనే ఈ ఉప్పు ఆ రంగులో ఉంటుంది. బ్లాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. నాడులు, కండరాల పనితీరు మెరుగు పడుతుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎర్రరక్త కణాలు వృద్ధి చెందుతాయి.కండరాల పనితీరుకు..బ్లాక్ సాల్ట్‌లో ఉండే పొటాషియం కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. దీని వల్ల కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. బ్లాక్ సాల్ట్‌లో ఉండే అనేక మినరల్స్ కారణంగా ఈ ఉప్పు యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బ్లాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే దురదలు, దద్దుర్లు, వాపులు తగ్గిపోతాయి. ఈ ఉప్పును ఉపయోగించి ఫేస్ ప్యాక్ తయారు చేసి కూడా వాడవచ్చు. దీంతో చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా తయారవుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. కేశాలకు కూడా బ్లాక్ సాల్ట్ మేలు చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. చుండ్రు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

# గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు



**ములుగు ప్రతినిధి జూలై 06** ములుగు తొలి ఏకాదశి పండగను పురస్కరించుకుని ఆదివారం ములుగు గట్ట మ్మ దేవాలయంలో నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నక్క రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రిజర్వేషన్ లు కుల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక వెనుక బాటును చూసి రిజర్వేషన్ లు కల్పించాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడవలసిన అవసరం ఉందని, పెద్ద ఎత్తున బిసిలను, వెనుక బడిన వర్గాలను గెలిపించడం కోసం యువత మేల్కోవలసిన అవసరం ఉందని అన్నారు. బీసీ ప్రజలు చైతన్య వంతులై స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యావంతులను గెలిపించుకోవాలని కోరారు. ఆయన వెంట అట్ల రాజు, తిరుపతి, రెడ్డి రఘు ముదిరాజ్, మర్రి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదు

## బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్,జూలై 06, :** రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు. గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామన్నారు.. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కస్తూరి అమర్ నాథ్, ప్రధాన కార్యదర్శి జీ దామోదర్, కోశాధికారి నర్ర రాజ్, ఉపాధ్యక్షులు డి. రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నర్రా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, దాసరి నరేష్, టి. అనంత రాములు, పి.రామనర్సింహా రెడ్డి, బి.



చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు గా లయన్ బిర్రు ఆంజనేయులు

**కుత్బుల్లాపూర్, జూలై 06 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ 320 బి నూతన అధ్యక్షులుగా లయన్ బిర్రు ఆంజనేయులు పదవి బాధ్యతలు చేపట్టారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ భవనంలో ఆదివారం జరిగిన ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో అధ్యక్షులుగా లయన్ బిర్రు ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శిగా జనార్దన్, దయాకర్, కోశాధికారిగా ఫ్రాన్సిస్ , ఉపాధ్యక్షులుగా రవికుమార్, రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ప్రభు కుమార్ గౌడ్ లతోపాటు పలువురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిచే జిఈటి కో ఆర్డినేటర్ లయన్ ఎస్ ఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ




సందర్భంగా అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ 320 బి లో సికింద్రాబాద్ నార్త్ విభాగాన్ని మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేస్తానన్నారు. అన్ని లయన్స్ క్లబ్ ల కంటే వినూత్నంగా సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు. మెంబర్షిప్ ను కూడా అత్యధికంగా చేపట్టి గతంలో ఉన్న స్థానాన్ని తిరిగి పొందుతామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కీనోట్ స్పీకర్ గా దీపక్ భట్టాచార్య, ఫాస్ట్ గవర్నర్ విద్యాసాగర్ రావు, చార్టర్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ శెట్టి, జెడ్ సి అంజాద్ పాషా, ప్రోగ్రాం చైర్మన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మోహన్, కృష్ణ, మాజీ అధ్యక్షులు సిద్ధారెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సంక్షేమ సంఘాలలో యువతరం భాగస్వామ్యం అవసరం

## బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , జూలై 06,:** కాలనీ సంక్షేమ సంఘాలలో యువతరం భాగస్వామ్యం అవసరమని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ, కృష్ణ మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పది రోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ కాలనీలో నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపడమే తన ధ్యేయమన్నారు.కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సం ఘాల నాయకులు పాటుపడాలన్నారు. గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పరచామన్నారు. సంక్షే మ సంఘాలు ప్రజాప్రతినిధులకు - ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధి లో వెనుకడిగేసే ప్రసక్తే లేదని,.



ఈ కార్యక్రమం లో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి జి.నందీష్ కుమార్,ముఖ్యసలహాదారులు నాగరాజు, అనిల్, వంశీ, చంద్రపాల్, రాహుల్ రెడ్డి, సెల్వరాజ్ పాల్గొన్నారు.

# కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల

## బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 06,:**
కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల అని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వీర హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆదివారం గాయత్రి హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గోశాల షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీర హనుమాన్ గోశాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పు డూ ఉంటాయన్నారు. గోశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కదాతకు అభినందనలు తెలియ జేశారు.ఈ కార్య క్రమంలో వీర హనుమాన్ గోషాల నిర్వహకులు మోహన్, నరేష్, మనోజ్ పటేల్, సురేష్ పటేల్, దీప్తు బాయ్, గుణవంతు భాయ్, చమరం



సిరివి, మంగళం సిరివి, రామ చందర్ సుతార్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, కాలే నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, బీరప్ప,బాలమల్లేష్,శ్రీకాంత్,మోహన్,విజయ్ హరీష్ పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అందరూ ఉన్న అనాథలా మారిపోయాడు.. కదలలేని స్థితిలో ఇలా



**నిజాంపేట్, జూలై 6 :** తనకు కాళ్లు చేతులు అన్నీ ఉండి యవ్వనంలో ఉన్న సమయంలో అందరూ కుటుంబీకులు తోడుగా ఉన్నారు. తన భార్య గత పది సంవత్సరాల క్రితం మరణించగా తాను ఏకాకి అయ్యాడు. ప్రస్తుతం తన జీవితం 161 జాతీయ రహదారి ఫ్లైఓవర్ కిందనే సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామానికి చెందిన వడ్డే అన్మయ అనే వ్యక్తి గతంలో అందరూ ఉన్న సమయంలో తనకున్న ముగ్గురు కూతుర్లతో ఆనందంగా గడిపినప్పటికీ గత పది సంవత్సరాల క్రితం వరకు కూతుళ్ల పెళ్లిళ్లు అన్ని అయిన తరువాత తన భార్య మరణించడంతో తాను ఎవరు లేని అనాథగా మిగిలిపోయారు.తన సోదరులు ఉన్నా ఎవరు తన వైపు చూడలేకున్నారు. తాను నిస్సహాయ స్థితిలో ఉన్నా కూతుళు అన్నదమ్ములు ఎవరూ తన వైపు చూడడం లేదంటూ బోరున విలపిస్తున్నాడు. గత రెండు సంవత్సరాల క్రితం తన కాళ్లు వాతంతో పడిపోవడం వలన తాను కదలలేక ఉన్నాడు. ఎవరు లేని అనాథగా మిగిలిఎతనకు ఇల్లు భూమి ఎలాంటివి లేకపోవడంతో ఎవరు తనను చూడడం లేదని వాపోతున్నాడు. గత రెండు సంవత్సరాల క్రితం నుండి నిజాంపేట్ కూడలిలో సెటర్ల వద్ద సంవత్సరంపాటు ఉన్నప్పటికీ వర్షాకాలం సమీపిస్తుండటంతో కొందరు తనను తీసుకువచ్చి 161 జాతీయ రహదారి ఫ్లైఓవర్ క్రింద ఉంచగా ఇక్కడే నా శేష జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు.ప్రస్తుతం నాకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌తో ఎవరైనా ఇచ్చిన దక్షిణతో పూట గడుస్తుందని వాపోతున్నాడు. అటుగా ప్రయాణిస్తున్న వ్యక్తులు చూసి ఏదో ఒకటి తినడానికి అందియడంతో కాలం వెళ్లదీస్తున్నానని ఆయన బోరున వినిపిస్తున్నాడు. ఇదిలా ఉండగా అతనికి కాళ్లు పనిచేయకపోవడంతో ఎటు కదలలేకుండా ఉన్నచోటే ఉండిపోవాల్సి వస్తుంది.. అని బోరున కంటతడి పెట్టుకొని విలపిస్తున్నాడు తనను అధికారులు దృష్టి సారించి సురక్షితమైన ఓల్డ్ ఏజ్ హోంలో చేర్పించే విధంగా చూడాలని అటుగా ప్రయాణిస్తున్నవారిని కోరుకుంటున్నాడు.

# ప్రమాదమా హత్యా చిన్నారి ఘటనపై పోలీసుల దర్యాప్తు



**జగిత్యాల జిల్లా:** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో దారుణం జరిగింది. నిన్న(శనివారం) సాయంత్రం నుంచి ఐదు సంవత్సరాల చిన్నారి హితిక్ష కనిపించకుండా పోయింది. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో తల్లిదండ్రులు, బంధువులు వెతికారు. కొంతసేపటికే అదే కాలనీలోనీ ఓ ఇంటి బాత్ రూంలో రక్తపు మడుగులో ఆ చిన్నారి పడి ఉంది. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. పాప గొంతు కోసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకుని జగిత్యాల పోలీసులు విచారిస్తున్నారు.ర్యాప్తు ముమ్మరం..అయితే.. ఐదేళ్ల చిన్నారి హితిక్ష మృతిపై జగిత్యాల పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. క్లూస్ టీమ్స్ ఆధారాలు సేకరిస్తున్నారు. చిన్నారి చనిపోయిన బాత్ రూం పరిసరాలను జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. చిన్నారిది హత్యనా లేదా ఏదైనా ప్రమాద ఘటననా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి ఓనర్ ఫోన్, లొకేషన్‌ని పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. చిన్నారి భయపడి బాత్ రూం లోపలికి వెళ్లే సమయంలో జారీ వాటర్ ట్యాప్‌పై పడిందా అనే కోణంలోనూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.పోలీసుల అదుపులో హితిక్ష పిన్నిచిన్నారి హితిక్ష మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హితిక్ష పిన్నిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల హితిక్ష తల్లికి, పిన్ని మమతకు మధ్య మనస్పర్థలు వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. సీసీ టీవీ పుటేజ్‌ని పోలీసులు పరిశీలిస్తున్నారు. దుబాయ్‌లో హితిక్ష తండ్రి ఉన్నారు. చిన్నారి మృతి వార్త తెలియగానే హుటాహుటినా కోరుట్లకి ప్రయాణమయ్యారు

# హత్యాయత్నం ఆరోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్ట్



**అహ్మదాబాద్:** గుజరాత్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేను ( పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఆప్ ఎమ్మెల్యే అరెస్ట్ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నర్మదా జిల్లాలోని దేడియాపడా నియోజకవర్గం పరిధిలో శనివారం ఒక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చైతర్ వాసవ ఇందులో పాల్గొన్నారు. సమన్వయ కమిటీలో సభ్యుడిగా తనను నియమించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సగ్బారా తాలూకా పంచాయతీ మహిళా అధ్యక్షురాలిని దుర్భాషలాడారు.కాగా, దేడియాపడ తాలూకా పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ జోక్యం చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే చైతర్ మొబైల్ ఫోన్ విసిరడంతో అతడి తలకు గాయమైంది. ఆ తర్వాత గ్లాస్‌తో దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే పగిలిన గాజు గ్లాస్ పెంకుతో తనను చంపుతానని ఎమ్మెల్యే చైతర్ వాసవ బెదరించినట్లు పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ ఆరోపించాడు. అక్కడి నుంచి తప్పించుకుని వచ్చినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్యాలయంలోని కుర్చీని కూడా ఆ ఎమ్మెల్యే ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.మరోవైపు హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి వేళ ఎమ్మెల్యే చైతర్ వాసవను అరెస్ట్ చేశారు. దీంతో దేడియాపడాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో జనం గుమిగూడటంపై ఆంక్షలు విధించారు.

# కేర్ అండ్ కెరీర్ చారిటీస్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**హైదరాబాద్ :** మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో కేర్ అండ్ కెరీర్ చారిటీస్ సంస్థ చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తున్నది. కేర్ అండ్ కెరీర్ చారిటీస్ చైర్మన్ సీహెచ్ చిదంబరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఆదివారం సికింద్రాబాద్ పద్మారావు నగర్‌లోని స్వరాజ్య ప్రెస్ కాంపౌండ్ ఆవరణలో సుమారు 600 మందికి ఉచిత కంటి పరీక్షల నిర్వహించారు.అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కాట్రపాటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. శరీరంలోని అన్ని భాగాల్లో కండ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కంటి చూపు మందగిస్తే ఒకరిపై ఆధారపడి జీవించాల్సి ఉంటుంద న్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని పేర్కొన్నారు. కేర్ అండ్ కెరీర్ చారిటీస్ తరపున కొన్ని సంవత్సారాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.పద్మారావు నగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి సందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి కండ్లద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశామని వివరాలు వెల్లడించారు. అలాగే ఆపరేషన్ అవసరమైన వారికి బేగంబజార్‌లోని కిశోర్ చంద్ కార్డియా హాస్పిటల్‌లో శస్త్రచికిత్సలు చేయిస్తు న్నామని చెప్పారు. రోగులకు నెలకు సరిపడా మందులు సైతం ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. సేవే భాగ్యం అని నమ్ముతూ కేర్ అండ్ కెరీర్ చారిటీస్ వైద్య సేవలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి :** ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో యువ నాయకుడు ఏరువ సాయిప్రసాద్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15వేలు ఇస్తామని, ఆసరా పింఛన్లు రూ. 4వేలు , కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారరని ఆరోపించారు.మహిళలకు రూ. 2,500ఇస్తామని, ధాన్యంపై క్వింటాలుకు బోనస్ రూ. 500ఇస్తామని ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి అర్హులకు అందకుండ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయంలో నియోజకవర్గంలో 3,250 డబుల్ బెడ్ రూమ్స్ కట్టించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలను నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ , పార్టీ మండల అధ్యక్షులు కే.మాణిక్యం, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కురుమూర్తి యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, నాయకులు మాధవ్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాయక్, పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌మెట్‌లో అర్ధరాత్రి దొంగల బీభత్సం.



**హైదరాబాద్:** హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ఇనాంగూడలో దొంగలు బీభత్సం సృష్టించారు. శనివారం అర్ధరాత్రి మూడు రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లలో చోరీకి పాల్పడ్డారు. కార్యాలయాల తాళాలు పగులగొట్టి అందులోకి ప్రవేశించారు. ఆఫీసులో ఉన్న వస్తువులను చిందర వందరగా పడేశారు. పార్క్ చేసి ఉన్న ఇన్నోవా కారుతోపాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, కార్యాలయ ఫర్నీచర్ మొత్తాన్ని ధ్వంసం చేశారు.ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మరో ఇంట్లో ఉన్న కారును వేసుకుని స్థానికంగా దర్జాగా తిరిగారు. ఈ చోరీల్లో సుమారు రూ.30 వేల నగదుని దొంగలు అపహరించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానికంగా ఉన్న సీసీటీవీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. దొంగల కోసం గాలింపు చేపట్టారు.

## గ్రామాల్లో మొహర్రం ఉత్సవాల సందడి

### పీరీలకు దట్టీలు కట్టి మొక్కులు తీర్చుకుంటున్న ప్రజలు



**రామగిరి, జూలై 06:** మొహర్రంజపండుగ పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో పీరీల ఊరేగింపులతో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆయా గ్రామాల్లో పీరీల ఊరేగింపు ప్రారంభించి ఇంటింటికి సందర్శన చేస్తుండగా.. భక్తులు పిరిలకు దట్టీలు, కుడకల పేరులు, కట్న కానుకలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసిభక్తి శ్రద్ధలతో తమ మెక్కులు తీర్చుకుంటున్నారు. హిందూ ముస్లింలు ఒక్కటిగా జరుపుకునే పీరీల పండుగ వైభవంగా జరుగు తుండగా ఇదే రోజు రాత్రి పీరీల నిమజ్జనంతో ఉత్సవాలు ముగియనున్నాయి.మొహర్రం ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొలి నెల, కొత్త సంవత్సర ప్రారంభానికి సూచిక. మొహర్రం మాసం 10వ రోజున వచ్చే రోజుని అషురా అని పిలుస్తారు. ఇది విషాదానికి, సంతాపానికి చెందినది. రాచరిక వ్యవస్థ నశించి ప్రజాస్వామ్య పాలన రావాలని కోరుతూ మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్‌లు కర్బలా మైదానంలో యుద్ధం చేసి కుటుంబ సభ్యులు, అనుచరులతో సహా వీరమరణం పొందుతారు. వారి త్యాగనిరతిని, అమరత్వాన్ని స్మరిస్తూ ముస్లింలు మొహర్రంను జరుపుకుంటారు. ప్రత్యేక ప్రార్థనలు, ఊరేగింపులు నిర్వహిస్తారు. పేదలకు సాయం చేస్తారు. ఉపవాసం పాటిస్తారు. అధర్మం, అన్యాయాలను వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుబడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ప్రార్థిస్తారు.

## రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చిరుత సంచారంపై ఫారెస్ట్ అధికారులు



**రాయపోల్, జూలై 06 :** చిరుత పులి సంచరిస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. బోరుబావుల వద్దకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వడ్డేపల్లి అటవీ ప్రాంతంలో మరోసారి చిరుత పులి సంచరించడంతో సమాచారం అందుకున్న అటవీ సిబ్బంది.వడ్డేపల్లి అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. చిరుత పులి అడుగుజాడలు వెతికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుత పులి అడుగుజాడలు కనిపించలేదని, చిరుత పులి సంచరించే ప్రాంతంలోకి ఎవరు వెళ్ళొద్దన్నారు. రాత్రి సమయంలో రైతులు పంట పొలాల వద్దకు ఒంటరిగా వెళ్ళవద్దని సూచించారు. వడ్డేపల్లి చుట్టు పక్కల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.చిరుత పులి సంచరించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా వడ్డేపల్లి పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ బీట్ సెక్షన్ ఆఫీసర్ ఉస్మాన్ ఉస్తాన్, బీట్ ఆఫీసర్ వేణు జహంగీర్ లు పేర్కొన్నారు.

## పారిశ్రామికవాడలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, జూలై 6 :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామికవాడలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడ ఐలా, సీఐఏకు నిర్వహించిన ఎన్నికల్లో ఐలా చైర్మన్‌గా గోవింద్‌రెడ్డి, సీఐఏ అధ్యక్షుడుగా శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందడంతో ఐలా మాజీ చైర్మన్ కట్టంగూర్ హరీష్‌రెడ్డిలతో కలిసి వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశ్రామికవాడలలో నెలకొన్న సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ముఖ్యంగా నూతనంగా ఐలా, సీఐఏ ఎన్నికలలో గెలుపొందిన కమిటీకి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.దు ఫేజ్‌లలో విస్తరించి ఉన్న చర్లపల్లి పారిశ్రామికవాడను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే పారిశ్రామికవాడలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి నీలంరెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, పారిశ్రామికవేత్త రవి పాల్గొన్నారు.

## రెండు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి శవమై కనిపించాడు

**శంషాబాద్ రూరల్, జూలై 6 :** రెండు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి గ్రామ శివారులో శవమై కనిపించిన సంఘటన శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం.. పిల్లోనిగూడ గ్రామానికి చెందిన దుబ్బచర్ల బాలరాజ్ (45) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఇద్దరు పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెళ్లిపోవడంతో బాలరాజ్ ఇక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఇంట్లో నుండి బయలుదేరిన అతడు తిరిగి రాలేదు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో పిల్లోనిగూడ గ్రామం నుంచి జూకల్ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లో పడి ఉన్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని నగరంలోని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## హత్య కేసులో జీవితఖైదు.. ఆపై బెయిల్

# అత్యాచారం కేసులో అరెస్ట్




**ఢిల్లీ** ఇప్పటికే ఒక హత్య కేసులో జీవితఖైదు పడిన వ్యక్తి బెయిల్‌పై బయటికి వచ్చి అత్యాచారం కేసులో అరెస్టయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హర్యానా రాష్ట్రం ఝజ్జర్ జిల్లా బహదూర్‌గఢ్ మున్సిపాలిటీలోని పటేల నగర్‌ఏరియాకు చెందిన మన్‌జీత్ అలియాస్ మంజా 2009లో ఓ హత్య కేసులో అరెస్టయ్యాడు.అతడితోపాటు అరుణ్ దబాస్ అలియాస్ బిట్టు అనే వ్యక్తికి కూడా జీవితఖైదు పడింది. ఈ ఇద్దరూ కలిసి తమతో కలిసి నేరాలు చేసే మరో వ్యక్తిని హత్య చేశారు. ఈ కేసు విచారించిన చండీగఢ్ హైకోర్టు 2012లో నిందితులిద్దరినీ దోషులుగా తేల్చి జీవితఖైదు విధించింది. ఆ తర్వాత 2015లో మంజా బెయిల్‌పై బయటికి వచ్చాడు.ఇప్పటికే ఓ కేసులో శిక్ష అనుభవిస్తున్నా అతడు తన ప్రవర్తనను మార్చుకోలేదు. గత నెలలో ఢిల్లీలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు జూన్ 11న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడి కోసం గాలింపుచేపట్టారు. అయితే 20 రోజులకుపైగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న మంజా ఈ నెల 3న పట్టుబడ్డాడు.హర్యానాలోని తన స్వస్థలానికి నిందితుడు వచ్చినట్లు తెలుసుకున్న ఢిల్లీ పోలీసులు అక్కడికి వెళ్లి హర్యానా పోలీసుల సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని ఆదివారం మీడియాకు వెల్లడించారు. నిందితుడిపై గతంలో ఉన్న పెండింగ్ కేసుల గురించి కూడా ఆరా తీస్తున్నామని తెలిపారు.

## రైలు పట్టాల మధ్యలో పడుకున్న బాలుడు, వేగంగా వెళ్లిన రైలు.



**భువనేశ్వర్:** రిస్కీ రీల్ కోసం ముగ్గురు బాలురు ప్రయత్నించారు. ఒక బాలుడు రైలు పట్టాల మధ్యలో పడుకున్నాడు. అతడి మీదుగా రైలు వేగంగా దూసుకెళ్లింది. ఆ తర్వాత అతడు పైకి లేచాడు. ఆ బాలురు సంబరపడ్డారు. వైరల్ అయిన ఈ వీడియో క్లిప్ పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో ముగ్గురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని బౌధ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముగ్గురు బాలురు కలిసి వైరల్ రీల్ కోసం ప్రయత్నించారు. పురునపాణి రైల్వే స్టేషన్‌కు సమీపంలోని దాలుపలి సమీపంలో రైలు పట్టాల మధ్యలో ఒక బాలుడు పడుకున్నాడు. వేగంగా వచ్చిన రైలు ఆ పట్టాలపై దూసుకెళ్లింది. ఆ తర్వాత ఆ బాలుడు పైకి లేచాడు. ఈ రీల్ తీసిన వారంతా సంబరపడ్డారు.కాగా, ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు మైనర్ బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'నేను పట్టాల మధ్యలో పడుకున్నా. రైలు వెళ్తున్నప్పుడు నా గుండె వేగంగా కొట్టుకున్నది. నేను బతుకుతానని ఊహించలేదు' అని ఆ బాలుడు చెప్పాడు. అయితే ప్రమాదకర స్టంట్లు చేయవద్దని యువతను పోలీసులు హెచ్చరించారు.

## జూలై 31నుండి వచ్చే నెల 14 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ



**కంటోన్మెంట్, జూలై 6 :** యూనిట్ హెడ్ క్వార్టర్స్ కోటా కింద ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జూలై 31 నుండి సెప్టెంబర్ 14 వరకు సికింద్రాబాద్‌లోని ఏఓసీ సెంటర్‌లోని జోగిందర్ సింగ్ స్టేడియం (ఎక్స్ థాపర్ స్టేడియం)లో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ క్లర్క్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 10వ తరగతి, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 8వ తరగతి (హౌస్ కీపర్) కేటగిరీతో పాటు అత్యుత్తమ క్రీడాకారులు (ఓపెన్ కేటగిరీ) పోస్టుల నమోదు కోసం నియామక ర్యాలీ జరగనున్నట్లు అధికారులు తెలిపారు. అత్యుత్తమ క్రీడాకారులు (ఓపెన్ కేటగిరీ) జూలై 31న ఉదయం 6 గంటలలోపు జోగిందర్ సింగ్ స్టేడియంలో స్పోర్ట్స్ ట్రయల్స్ కోసం రిపోర్ట్ చేయాలని, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, స్విమ్మింగ్, డైవింగ్, వెయిట్ లిఫ్టింగ్‌తో సహా అథ్లెటిక్స్ రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన అత్యుత్తమ క్రీడాకారులు తమ సర్టిఫికెట్లతో పాటు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు వయోపరిమితి 17½ నుండి 21 సంవత్సరాలు. అగ్నివీర్ జనరల్ డ్యూటీకి విద్యార్హత 10వ తరగతి, మెట్రిక్ ఉత్తీర్ణత మొత్తం 45 శాతం మార్కులతో ప్రతి సబ్జెక్టులో 33 శాతం మార్కులతో ఉత్తీర్ణతతో పాటు చెల్లుబాటు అయ్యే లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు డ్రైవర్ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు. అగ్నివీర్ క్లర్క్ కోసం, పది, ఇంటర్మీడియట్ పరీక్షలో ఏదైనా స్ట్రీమ్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించడం, ప్రతి సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు సాధించడం తప్పనిసరి అన్నారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్‌పల్లి, తిరుమలగిరిలోని ప్రధాన కార్యాలయ ఏఓసీ సెంటర్‌లో కానీ అధికారిక వెబ్‌సైట్‌ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

## క్యాన్సర్ రోగి కుమార్తె స్నానం చేస్తుండగా రికార్డ్ చేసిన వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేయడంతో అరెస్ట్



**లక్నో:** ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ కోసం చికిత్స పొందుతున్న తల్లి వెంట కుమార్తె ఉన్నది. అదే వార్డులో భార్య చికిత్స కోసం ఉన్న వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడు. ఆ యువతి స్నానం చేస్తుండగా రికార్డ్ చేశాడు. వాటిని ఆమె ఫోన్‌కు పంపి బ్లాక్‌మెయిల్ చేశాడు. ఆ యువతి ఫిర్యాదుతో అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఒక మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. 20 ఏళ్ల కుమార్తె ఆమెకు సహాయంగా వార్డులో ఉన్నది.కాగా, ముజఫర్‌నగర్ చెందిన 22 ఏళ్ల వ్యక్తి భార్య క్షయ వ్యాధితో బాధపడుతున్నది. చికిత్స కోసం ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో క్యాన్సర్ మహిళ ఉన్న వార్డులోకి ఆ వ్యక్తి వెళ్లాడు. ఆమె కుమార్తె స్నానం చేస్తున్నప్పుడు రహస్యంగా రికార్డ్ చేశాడు. ఆ యువతి మొబైల్ నంబర్ సేకరించి ఆ వీడియోలు పంపాడు. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. ఆమె నిరాకరించడంతో ఆ వీడియోలు పబ్లిక్‌గా లీక్ చేశాడు.మరోవైపు ఆ యువతికి ఈ విషయం తెలిసింది. దీంతో ఆ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. శుక్రవారం అతడ్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా, గత నెలలో అదే ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ వార్డులో చికిత్స పొందుతున్న 13 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. దీనిపై ఆసుపత్రి అధికారులు స్పందించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలు నివారించేందుకు భద్రతా చర్యలను కఠినతరం చేస్తామని చెప్పారు. అయినప్పటికీ తాజాగా ఈ సంఘటన జరుగడం కలకలం రేపింది.

# సైబర్ మోసాలపై వయోవృద్ధులు అప్రమత్తంగా ఉండా

**సైదాబాద్, జూలై 6 :** సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా వాలంటీర్ పిట్టల సత్యనారాయణ రాజు అన్నారు. సైబర్ క్రైమ్స్‌పై ఆదివారం సైదాబాద్‌లో సీనియర్ సిటిజన్‌కు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ముసుగులో అపరిచిత వ్యక్తులు వీడియా కాల్స్ చేసి మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అదే విధంగా స్టాక్ ఎక్స్ఛేంజీలో పెట్టుబడుల పేరుతో స్టాక్, క్రిప్టో, ఫారెక్స్ వంటి పెట్టుబడి ద్వారా అతి తక్కువ కాలంలో అధిక లాభాలను పొందవచ్చుంటూ, వాట్సాప్ డీపీ ద్వారా మీ ప్రొఫైల్ ఫోటోలను



తస్కరించి వాటిని దుర్వినియోగం పరచటం ద్వారా మీ పరిచయస్తుల నుంచి డబ్బులను పొందుతూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. బీమా పేరుతో ఆకర్షణీయమైన నకిలీ ఇన్సురెన్స్ ఏజెంట్ల ముసుగులో కీలకమైన, అతిసున్నితమైన మీ వ్యక్తిగత సమాచారాన్ని రాబట్టి మోసాలు చేస్తున్నారని, అలాగే పేరొందిన కంపెనీల కొరియర్ ఉద్యోగులుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగా నటిస్తూ, మీ పార్సెల్స్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాలు ఉన్నాయని బెదిరించి మీ నుంచి అందింతగా దోచుకుంటున్నారని తెలిపారు.మరి ముఖ్యంగా పరిచయస్తులుగా నటిస్తూ మీకు పరిచయం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని డబ్బులు గుంజే మోసగాళ్లుగా ఎక్కువయ్యారని, మోసాళ్లపై అవగాహన పెంచుకోవాలని, అపరిచిత వ్యక్తులకు ఎటువంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని, మొబైల్ ఫోన్లలో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలకు ఆకర్షితులు కావద్దని ఆయన సూచించారు. సైబర్ మోసాల బారిన పడితే, భయభ్రాంతులకు గురికాకుండా వెంటనే 1930 టోల్ఫ్రీ నెంబర్ ఫోన్ చేసి, సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, భరత్‌సింగ్, జగన్ మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, ఉమాదేవి, స్నేహలత, నాగమణి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న వర్షాలు.. 75కు పెరిగిన మరణాలు

**హిమాచల్ ప్రదేశ్** రాష్ట్రంలో వరుణ బీభత్సం ఇంకా కొనసాగుతోంది. మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య 75కు పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడటం, మెరుపు వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. చాలాచోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్కరోజులో 115-204 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అంటే అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మూర్, మండి జిల్లాల్లో



భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మూర్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని ఐఎండీ హెచ్చరించింది. బిలాస్‌పుర్, హమీర్‌పూర్, చంబా, సిమ్లా, కులూ జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు. ఐటీబీపీ దళాలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయి.దీనికితోడు బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సాయం తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ ప్రభుత్వానికి సూచించారు.

# ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**టిబెటన్** ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సహనం, నైతిక క్రమశిక్షణకు దలైలామా చిహ్నమని అన్నారు. ఆధ్యాత్మిక గురువు, 14వ దలైలైమా 90వ పుట్టినరోజు సందర్భంగా మోదీ శనివారం తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.కాగా దలైలామా 1935లో టిబెట్‌లోని టక్‌సెర్‌లో జన్మించారు. 1959లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన తర్వాత భారత్‌లో ఆశ్రయం పొంది అప్పటి నుంచి ధర్మశాలలో నివసిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, అహింస, మానవతా విలువలను ప్రచారం చేయడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారు. దలైలామా జన్మదినం సందర్భంగా మెక్లియోడ్ గంజ్‌లోని టిబెటన్లు ఆదివారం నుంచి వారం రోజులపాటు



ఆయన జన్మదిన వేడుకలను జరుపుకుంటారు.దలైలామా జన్మదిన వేడుకల్లో భాగంగా మతపరమైన సమావేశం, యువజన వేదిక, చలనచిత్ర ప్రదర్శన, టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే దలైలామా తన పుట్టినరోజు సందర్భంగా ప్రపంచానికి ఓ సందేశాన్ని అందించారు. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తానే ఉంటానని చెప్పారు.

# ఎట్టకేలకు బాహ్యప్రపంచంలోకి ఇరాన్ సుప్రీం లీడర్

**టెహ్రాన్:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఎట్టకేలకు బాహ్య ప్రపంచంలోకి వచ్చారు. రాజధాని టెహ్రాన్‌లో జరిగి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. షియా ముస్లిం క్యాలెండర్‌లో అతి ముఖ్యమైన రోజు అయిన అషురా(మొహర్రం)ను జరుపుకుంటున్న హాలులోకి ఖమేనీ ప్రవేశించారు. దీనికి సంబంధించిన వీడియోలను ఇరాన్ స్టేట్ టీవీ ప్రసారం చేసింది. సాంప్రదాయ నల్లని వస్త్రాలు ధరించిన ఆయన ప్రజల హర్షధ్వానాల మధ్య, అందరినీ పలకరిస్తూ అందులో కనిపించారు. ప్రతి ఏడాది ఖమేనీ ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొంటారు. కాగా, ఇరాన్-ఇజ్రాయెల్ ముగిసిన తర్వాత ఆయన బహిరంగంగా కనిపించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆయనను చూసి జనాలు పెద్దపెట్టున నినాదాలు చేశారు.ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య 12 రోజులపాటు సాగిన యుద్ధం జూన్ 24న ముగిసింది. ఇదరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందం కుర్చుకోవడంతో యుద్ధానికి తెరపడింది.



అయితే ఖమేనీ మాత్రం ఇప్పటి వరకూ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం కావడంతో ఖమేనీ సురక్షితమైన బంకర్‌లోకి వెళ్లినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తన ఫ్యామిలీతో కలిసి అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఖమేనీ తలదాచు కుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ అమల్లోకి వచ్చి.. యుద్ధం ముగిసినప్పటికీ ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడం పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో 'ఖమేనీ ఎక్కడ..?' అంటూ ఇరాన్ ప్రజలు, నేతల్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో వీడియో ద్వారా దేశ ప్రజలకు సందేశం ఇచ్చారు.

# ఈసీఐ ఓటర్ల జాబితా సమీక్షపై సుప్రీంకోర్టుకు మహువా మొయిత్రా

**న్యూఢిల్లీ:** కేంద్ర ఎన్నికల కమిషన్ బీహార్ లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్ష ను తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొసవాలు చేశారు. సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. బీహార్‌లో చివరిసారిగా 2003లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఈసీఐ బీహార్‌లో చేపబట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సమీక్ష అమలును తక్షణం ఆపివేయాలని, ఇతర రాష్ట్రాల్లోనూ ఈసీఐ ఇలాంటి ఆదేశాలు ఇవ్వకుండా సుప్రీంకోర్టు ఆదేశించాలని మహువా మొయిత్రా తన పిటిషన్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈసీఐ ఆదేశం పక్షపాతంతో కూడుకున్నదని, రాజ్యాంగవిరుద్ధమని, పేదలు, మహిళలు, వలస ఓటర్లను ఓటింగ్ ప్రక్రియ నుంచి మినహాయించేందుకు ఉద్దేశించినదని ఆమె పేర్కొన్నారు.కాగా, దీనికి ముందు ఎస్ఐఆర్ కోసం ఈసీఐ ఇచ్చిన ఆదేశాలను అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఇందువల్ల లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతారని తెలిపింది. ఎన్నికలు మరో మూడు, నాలుగు నెలల్లో



ఉండగా తక్కువ సమయంలో మరోసారి విస్తృత సమీక్ష జరపాలంటూ ఈసీఐ ఆదేశాలు ఇచ్చిందని, ఇందుకు ఎలాంటి కారణాలు లేవని పేర్కొంది. తన పౌరసత్వం గురించి మాత్రమే కాకుండా తన తల్లిదండ్రుల పౌరసత్వాన్ని కూడా పత్రాల ద్వారా నిరూపించాల్సి ఉంటుందని, లేకపోతే ఓటరు పేరును జాబితా నుంచి తొలగిస్తారని తెలిపింది. ఆ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, వలస కార్మికులు మూడు కోట్ల మంది ఓటు హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది.ఈసీఐ ఏమంటోంది?బీహార్‌లో అనర్హత కలిగిన ఓటర్లను తొలగించి, అర్హులైన వారిని జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక విస్తృత సమీక్ష జరపాలని జూన్ 24న ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చింది. శ్రీఘ్రగతిని అర్బనైజేషన్ చోటుచేసుకోవడం, తరచు జరుగుతున్న వలసలు, కొత్తగా అర్హులైన యువ ఓటర్లు, మరణాల వివరాలు రిపోర్ట్ చేయకపోవడం, అక్రమ విదేశీ వలసదారుల పేర్లు చేర్చడం వంటి కారణాలను ఈసీ ప్రస్తావించింది. ఎన్నికల జాబితా సమగ్రత, కచ్చితత్వం కోసం ఈ సమీక్ష అవసరమని తెలిపింది. ఓటర్ వెరిఫికేషన్ కోసం బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తారని తెలిపింది.

# ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం

**ముంబై:** ఇద్దరు యువకుల మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఉన్నది. ఆ యువకుడికి దూరంగా ఉంచేందుకు మైనర్ బాలుడి కుటుంబం ప్రయత్నించింది. కలత చెందిన యువకుడు కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఆ బాలుడ్ని హత్య చేశాడు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. 19 ఏళ్ల యువకుడు, 16 ఏళ్ల బాలుడి మధ్య స్వలింగ సంపర్క సంబంధం ఏర్పడింది. నాలుగు నెలల కిందట వారిద్దరూ నాగ్‌పూర్ వెళ్లి గడిపారు. ఈ విషయం తెలిసిన మైనర్ బాలుడి కుటుంబం అతడ్ని కట్టడి చేశారు. సంబంధం ఉన్న యువకుడిని కలవవద్దని, మాట్లాడవద్దని చెప్పారు.కాగా, తనకు దూరంగా ఉండటంపై కలత చెందిన యువకుడు ఆ బాలుడ్ని హత్య చేయాలని ప్లాన్ చేశాడు. జూన్ 29న తన వద్దకు రప్పించాడు. కూల్ డ్రింక్‌లో విషం కలిపి ఇచ్చాడు. అది తాగిన బాలుడు వాంతి చేసుకున్నాడు.దూరంగా ఉండటంపై ఆ తర్వాత అక్కడి బెడ్‌పై మరణించాడు.మరోవైపు కుమారుడు కనిపించక పోవడంతో బాలుడి కోసం తండ్రి వెతికాడు. ఆ యువకుడి వద్దకు వెళ్లినట్లు బాలుడి ఫ్రెండ్ చెప్పాడు. దీంతో బాలుడి




కుటుంబ సభ్యులు ఆ యువకుడి ఇంటికి చేరుకున్నారు. బెడ్‌పై అచేతనంగా పడి ఉన్న కుమారుడ్ని చూశారు. ఆ పక్కనే ఆ యువకుడు కూడా కూర్చొని ఉన్నాడు.కాగా, డాక్టర్‌ను పిలిపించగా ఆ బాలుడు మరణించినట్లు నిర్ధారిం చారు. దీంతో అతడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వలింగ సంపర్క సంబంధానికి దూరంగా ఉన్నందుకు బాలుడ్ని ఆ యువకుడు హత్య చేశాడన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తాటి చెట్లను తొలగించవద్దంటూ గీత కార్మికుల ఆందోళన



**పోచారం, జూలై 6 :** వెంచర్ అభివృద్ధి పేరిట గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాటి చెట్లను తొలగించి ఉపాధిని దూరం చేయవద్దని పోచారం మున్సిపాలిటీ కొర్రెముల గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు ఆదివారం ఆందోళనకు దిగారు. సర్వే నంబర్ 311,312,313,324,324,326పి,327లలో దాదాపు 12 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఈ భూమిలోని 85 తాటి చెట్లను ఎలాంటి సమాచారం లేకుండా వెంచర్ నిర్వాహకులు తొలగించడంతో దాదాపు రెండు వందల మంది గౌడ సంఘం సభ్యులు వెంచర్‌లో దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌడ సంఘం నాయకుడు పంజాల జైహింద్ గౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొర్రెముల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు బుర్ర వెంకటేశం, మాజీ సర్పంచ్ బైరు రాములు గౌడ్, నాయకులు పల్లె బాబురావు, అనిల్ గౌడ్, బైరు పాండు గౌడ్, కట్ట ఆంజనేయులు గౌడ్, దేశగోని బాల్‌రాజ్ గౌడ్ గీత కార్మికులు పాల్గొన్నారు.

## సిగాచి ఇండస్ట్రీస్ పేలుడు ఘటనలో 41కి చేరిన మృతులు
## ఇంకా దొరకని 9 మంది ఆచూకీ



**సంగారెడ్డి:** పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఇండస్ట్రీస్ (%ుఱస్త్రaషష ×అఇబరఆఱవం%) పేలుడు ఘటనలో మరొకరు చనిపోయారు. పటాన్‌చెరు ధృవ దవాఖానలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే కార్మికుడు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య 41కి చేరింది. ఈ ఘటనలో మరో తొమ్మిది మంది ఆచూకీ తెలియాల్సి ఉన్నది. పేలుడు ధాటికి కార్మికుల శరీర భాగాలు ఛిద్రమవై పరిశ్రమలోని యంత్రాలకు అతుక్కుపోయాయి. దీంతో తమవారి ఆచూకీ కోసం కార్మికుల కుటుంబ సభ్యులు సిగాచీ ఇండస్ట్రీస్ వద్ద పడిగాలు గాస్తున్నారు. ప్రమాదం సంభవించి ఏడు రోజులైనా కార్మికులను గుర్తించడంలో ఎలాంటి పురోగతి లేదంటూ కార్మిక సంఘాలు ఆందోళనకు దిగాయి. ప్రమాద స్థలాన్ని పరిశీలించడానికి వెళ్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారుకాగా, సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి ధృవ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 9 మందిలో ఇప్పటికే ముగ్గురు మృతిచెందారు. మిగిలిన ఆరుగురిలో ముగ్గురు 40 నుంచి 80 శాతానికిపైగా కాలిన గాయాలతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అయితే శుక్రవారం భీం రావు అనే కార్మికుడు మృతిచెందగా, శనివారం మరో కార్మికుడు మున్‌మున్ చౌదరి చనిపోయారు. తాజాగా మరో కార్మికుడు మరణించడంతో మరణాల సంఖ్య 41కి పెరిగింది.

## వనమహోత్సవం పేరుతో వ్యవసాయ వర్సిటీలో బీభత్సం



**వ్యవసాయ యూనివర్సిటీ, జూలై 06:** హెచ్‌సీయూ కంచగచ్చి బౌలి తరహా ఘటన రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో )లో చోటుచేసుకున్నది. వనమహోత్సవం పేరుతో జేసీబీలతో భారీ వృక్షాలను ప్రభుత్వ తొలగిస్తున్నది. శనివారం అర్ధరాత్రి సుమారు 20 జేసీబీలు, ప్రొక్లైనర్లతో వర్సిటీకి చేరుకున్న అధికారులు విలువైన చెట్లు, సహజసిద్ధంగా పెరిగిన అటవీ సంపదను భూస్థాపితం చేస్తున్నారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి వన మహోత్సవం సందర్భంగా ఈ ప్రాంతంలో మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. రాత్రికి రాత్రి జేసీబీ, హిటాచీ వంటి భారీ యంత్రాలతో ఆ ప్రాంతంలోని మొక్కలను చెట్లను నేలమట్టం చేశారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు శనివారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. భారీగా అక్కడికి చేరుకున్న పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. వారిని హాస్టల్ గదుల్లో నిర్బంధించారు.క్యాంపస్‌లో భారీగా పోలీసులు మోహరించడంతో ఆ ప్రాంతమంతా నిషేధ ప్రాంతంగా తలపిస్తుంది. విద్యార్థులు వస్తే వారిపై అక్రమ కేసులు పెట్టడానికైనా సిద్ధమేనని పోలీసులు హెచ్చరించినట్లు సమాచారం. తొలగించిన చెట్లను ఎప్పటికప్పుడు లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం విలువైన మొక్కలు కాకుండా బ్యాంబూ వంటి మొక్కలను తొలగించి ఆ ప్రాంతంలో వన మహోత్సవ కార్యక్రమం చేపడుతున్నామని వివరణ ఇచ్చారు. కాగా, ఇప్పటికే హైకోర్టు నిర్మాణానికి వర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని తీసుకున్న ప్రభుత్వం తాజాగా, వనమహోత్సవం అంటూ ఉన్న చెట్లను నరికివేస్తూ 20 ఎకరాలను చదును చేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం జరుగనున్న సీఎం కార్యక్రమాన్ని అడ్డుకుంటామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

## బీజేపీ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి : యూఎస్ఎఫ్ఐ నాయకులు




**అల్వాల్ జూలై 6 :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టిన చట్టాలను రద్దు చేయాలని యూఎస్ ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ అన్నారు. ఈ నెల 9న అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం అల్వాల్ పట్టణ కేంద్రంలోని యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ కళాశాలలో కరపత్రాలను విడుదల చేయడం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి అందరిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను కుదించిందన్నారు.నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

## ఆప్షనల్ హాలీ డేస్ టీచర్లకే స్కూల్ మొత్తానికి కాదు



**విజయవాడ** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎవరైనా మూడు రోజులకు మించి స్కూల్‌కు రాకపోతే వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు విజయవాడలో జిల్లా విద్యాధికారులు, అదనపు ప్రాజెక్టు సమన్వయకర్తలు, అకడమిక్ పర్యవేక్షణ అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ప్రకటన చేశారు.ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలని విజయరామరాజు సూచించారు. ఎంఈ వోలు, సీఆర్పీలు, డీఈవోలు, ఏపీసీలు పాఠశాలలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు ఎవరైనా సెలవు పెడితే ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేయాలన్నారు. సెలవులు పెట్టకుండా విధులకు గైర్హాజరయ్యే వారి జాబితాను రూపొందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పదో తరగతిలో తక్కువ ఫలితాలు వచ్చిన సబ్జెక్టు టీచర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.ఆప్షనల్ హాలీ డేస్ టీచర్లకే.. స్కూల్ మొత్తానికి కాదు!ప్రభుత్వం ఇచ్చే ఆప్షనల్ హాలీడేస్ కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే వర్తిస్తాయని విజయరామరాజు తెలిపారు. ఇవి పాఠశాల మొత్తానికి సెలవులు ఇచ్చేందుకు కాదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేటు బడుల్లో కనిపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నాలాపై అక్రమ పార్కింగ్ పట్టించుకోని అధికారులు



**అంబర్‌పేట, జూలై 6 :** అంబర్‌పేట మండల కార్యాలయం నుంచి పటేల్‌నగర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఎడమవైపున అక్రమ పార్కింగ్‌తో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎవరుపడితే వారు ఇష్టారాజ్యంగా కార్లను, ఇతర వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో పెద్ద వాహనం ఏదైనా వస్తే మిగతా చిన్న చిన్న వాహనాలు పోవడానికి ఇబ్బంది ఎదురవుతోంది. ఇటీవలనే ఈ వాహనాల పార్కింగ్ ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. అంబర్‌పేట మండల కార్యాలయం నుంచి సీపీఎల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వరకు ఇంతకుముందు ఎవరు కూడా పార్కింగ్ చేసేవారు కాదని, ఇప్పుడు అక్రమంగా కార్లను పార్కింగ్ చేస్తున్నారని అంటున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే పటేల్‌నగర్ చౌరస్తా వరకు కూడా కార్లను, ఇతర వాహనాలను ఇష్టం వచ్చినట్లు నిలుపుతున్నారని చెప్పారు. ఇక్కడ కూడా పార్కింగ్ సమస్య తలెత్తుతుందని తెలిపారు. వరదనీరు సాఫీగా వెళ్లేందుకు బాపూనగర్ నుంచి పటేల్‌నగర్ మీదుగా ప్రేమ్‌నగర్ గ్రీన్‌లాండ్ హెూటల్ వరకు నాలాను గతంలో విస్తరించారు. దానిపై స్లాబు వేశారు. అది ట్రాఫిక్ లేకుండా వాహనాలు వెళ్లడానికి ఉపయోగపడుతుందని అధికారులు భావించారు. కానీ ఆ విస్తరించిన నాలా స్లాబుపై ఇప్పుడు కార్లు పార్కింగ్ చేస్తుండడంతో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీనికి తోడు వారంలో రెండు రోజులు ఇక్కడ వారం వారం సంత నిర్వహిస్తుండడంతో ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారు. పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, నరేంద్రనగర్, అహ్మద్‌నగర్, న్యూపటేల్‌నగర్, చెన్నారెడ్డినగర్, న్యూప్రేమ్ నగర్, బాపూనగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు ఎక్కువ శాతం ఇదే రహదారి ద్వారా ప్రయాణం సాగిస్తుంటారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని, ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా బస్తీల ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## తొలి ఏకాదశి స్పెషల్.. కల్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గుమ్మడిదల, జూలై 6 :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్యాణ రామ చంద్రస్వామి దేవాలయంలో లక్ష తులసీ దళాలతో అర్చనను వైభవంగా నిర్వహించారు. ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీదేవి భూదేవి మేత కల్యాణ రామచంద్రస్వామి దేవాలయంలోని ఆలయ వంశ పారంపర్యకులు కేవీ నర్సింహాచార్యులు, కేవీ రంగనాథచార్యులు, అచ్చుతాచార్యుల ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు సామూహికంగా లక్ష తులసి దళాలతో అర్చనలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులు కల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి, ధర్మకర్తలు, మున్సిపాలిటీ భక్తులు పాల్గొన్నారు.నేత్ర పర్వంగా తొలి ఏకాదశి..తొగుట : తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని మండలంలోని వెంకట్రావుపేట వేణుగోపాల స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.. ఆలయ కమిటీ చైర్మన్ రాయరావు అరుణదిరఘుపతి రావు, ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయం లో శ్రీ వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక అర్చన, తులసి అభిషేకం, ప్రత్యేక పూజాది కార్యక్రమం లు నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయములో తొలి ఏకాదశి సందర్భముగా సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలుపుకుంటూ గ్రామము దిన దిన అభివృద్ధిచెందాలని మన వేణుగోపాల్ స్వామి కృపా కటాక్షాలు అందరిమీదా ఉండాలని స్వామి వారి మంగళ శాసనములు తెలియజేశారు.తొలి ఏకాదశి సందర్భంగా గ్రామంలో పూర్తి స్థాయిలో ప్రజలు భక్తి శ్రద్దలతో శాఖాహారం తీసుకున్న ఒదుకు వారు కృతజ్ఞతలు తెలిపారు..తొగుట ఏ ఎస్ ఐ జీడిపల్లి రాంరెడ్డి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ..అలాగే గ్రామంలోని దళిత గోవిందం వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..

## బొల్లారంలో అనుమానాస్పద సమాధి



**హైదరాబాద్ బొల్లారం** పోలీస్ స్టేషన్ పరిధిలో నరబలి ఇచ్చారనే ప్రచారం తీవ్ర కలకలం రేపింది. స్థానిక బజార్‌లోని గుట్టల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి క్షుద్ర పూజలు చేసి ఓ చిన్నారిని నరబలి ఇచ్చి పూడ్చివేశాడంటూ మూడు రోజుల క్రితం స్థానికంగా ప్రచారం మొదలైంది. దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. నిఘా పెట్టి అనుమానాస్పదంగా ఉన్న సమాధిని తవ్వి చూశారు. గాంధీ ఆసుపత్రి ఫోరెన్సిక్ వైద్యుల సహకారంతో సమాధిని తవ్వ చూడగా.. అందులో కనిపించింది చూసి షాక్ అయ్యారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక గుట్టల ప్రాంతంలో ఓ సమాధి వద్ద ఐస్‌క్రీం, పూలు చల్లి ఉండటాన్ని గమనించిన స్థానికులు అక్కడ క్షుద్ర పూజలు జరిగినట్లు అనుమానించారు. ఈ ప్రచారం పోలీసుల దృష్టికి రావడంతో బొల్లారం పోలీసులు అప్రమత్తమయ్యారు. నిజంగానే నరబలి జరిగిందా? లేదా? అని నిర్ధారించుకోవడానికి పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సమాధి వద్దకు ఎవరైనా వస్తున్నారా? అనే దానిపై మఫ్టీలో నిఘా పెట్టారు. రెండు, మూడు రోజులు నిఘా ఉంచినా ఎవరూ రాకపోవటంతో నరబలి ప్రచారం తీవ్రం కావడంతో గాంధీ ఆసుపత్రి ఫోరెన్సిక్ వైద్యులను సంప్రదించారు.సమాధిని తవ్వేందుకు సిద్ధపడి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందం సహకారంతో పోలీసులు ఆ సమాధిని తవ్వారు. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ.. అందులో నుంచి ఓ కుక్క శవం బయటపడింది. దీంతో పోలీసులు, స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. చిన్నారిని బలి ఇచ్చారనే ప్రచారం అబద్ధం కావటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల తదుపరి విచారణలో ఆ కుక్క స్థానికంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహించే సుమన్ అనే వ్యక్తిదని తేలిందిఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా.. తన పెంపుడు కుక్క చనిపోవడంతో దాన్ని అక్కడ పూడ్చిపెట్టినట్లు చెప్పారు. దానిపై ఉన్న ప్రేమతో ఐస్‌క్రీం, పూలు చల్లి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించినట్లు చెప్పారు. దీంతో నరబలి ప్రచారానికి తెరపడింది. ఈ ఘటనతో బొల్లారంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడగా.. వదంతులు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో మరోసారి రుజువైంది.

## ప్రారంభమైన రొట్టెల పండుగ బారాషహీద్ దర్గాకు భారీగా తరలివస్తున్న భక్తం జనం



**నెల్లూరు** నెల్లూరులోని ప్రసిద్ధ బారాషహీద్ దర్గా వద్ద ఏటా జరిగే రొట్టెల పండుగ నేడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది. సోమవారం గంధ మహోత్సవం , మంగళవారం రొట్టెల పండగ జరగనుంది. బారాషహీదుల సమాధులను దర్శించుకుని స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకుంటే కోరిన కోర్కెలు తీరుతారని భక్తులు విశ్వసిస్తారు.తమ కోరికలు నెరవేరాలని ఆశిస్తూ భక్తులు స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకునే ఈ విశిష్టమైన ఉత్సవంలో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో దర్గా ప్రాంగణం, స్వర్ణాల చెరువు పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి.ఐదు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. తమ మనసులోని కోరిక నెరవేరాలని ఆశిస్తూ, గతంలో కోరిక తీరిన వారి నుంచి రొట్టెను స్వీకరించడం, తమ కోరిక తీరితే ఇతరులకు రొట్టెను ఇవ్వడం ఈ పండుగలోని ప్రధాన ఆచారం. దీని కోసం భక్తులు స్వర్ణాల చెరువులో పుణ్యస్నానాలు ఆచరించి, భక్తిశ్రద్ధలతో రొట్టెలను మార్చుకుంటున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రాంగణంలో ప్రత్యేక టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఉచిత భోజన వసతి కల్పించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా ఉన్నతాధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పండుగ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రాకతో దర్గా పరిసర ప్రాంతాల్లో పూర్తి పండుగ వాతావరణం నెలకొంది.15 లక్షల మంది భక్తులు రావచ్చని అంచనారొట్టెలు పట్టుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు పండగకు తరలివస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. దర్గా ఆవరణలో షెల్టర్లు, క్యూ లైన్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు, వైద్య శిబిరాలతో పాట, తాగునీటి వసతి ఏర్పాటు చేశారు.దర్గాకు వచ్చే రహదారులన్నీ రద్దీగా ఉండటంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పండగకు రెండు రోజుల ముందు నుంచే వస్తున్న భక్తులు బారాషహీద్‌లను దర్శించుకుని స్వర్ణాల చెరువులో కోర్కెల రొట్టెలను మార్చుకుంటారు. రొట్టెల పండగ ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు.రొట్టెల పండగ ఏర్పాట్లను మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సోమవారం నెల్లూరుకు రానున్న మంత్రి నారా లోకేశ్? దర్గాను సందర్శించనున్నారు.రొట్టెల పండుగ ప్రాముఖ్యం రొట్టెల పండగ మత సామరస్యానికి ప్రతిబింబం. మొహర్రం నెలలో నెలవంక కనిపించిన 11వ రోజు నుంచి బారాషహీద్ దర్గా వేదికగా 5 రోజుల పాటు రొట్టెల పండగ జరుపుకుంటారు. 40 ఏళ్ల కిందట ఒక్క రోజు మాత్రమే జరిగే ఈ పండగ భక్తుల రద్దీ దృష్ట్యా ప్రస్తుతం 5 రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం దీనిని రాష్ట్ర పండగగా ప్రకటించి ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది రొట్టెల పండగ ఆదివారం ప్రారంభం కానుండగా, ఇప్పటికే యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది6 నుంచి 10వ తేదీ వరకు ఉత్సవాలు:బారాషహీద్‌ల త్యాగనిరతిని స్మరిస్తూ ప్రతి సంవత్సరం గంధ మహోత్సవం, రొట్టెల పండగ జరుగుతాయి. నెలవంక కనిపించిన 10వ రోజు సొందల్ మాలి, 11వ రోజు గంధం, 12వ రోజు రొట్టెల పండగ, 13వ రోజు తహలీల్ ఫాతెహాఖాని, 14వ రోజు పండగ ముగింపు ఉత్సవాన్ని జరుపుతారు. ఈ మేరకు జులై 6వ తేదీ నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.బియ్యం, ఆకుకూరతో రొట్టెల పండగ:పూర్వపు రోజుల్లో ఆకుకూర, బియ్యంతో రొట్టెల పండగ జరుపుకునేవారు. ప్రస్తుతం గోధుమ రొట్టెలు, బెల్లంతో దీనిని నిర్వహిస్తున్నారు. సుమారు 15 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. దర్గా పక్కనున్న స్వర్ణాల చెరువులో భక్తితో స్నానమాచరించి, కోరికల రొట్టెను భక్తులు పట్టుకుంటారు. తరువాత బారాషహీదులను దర్శించుకుంటారు. కోరికలు తీరిన మరుసటి సంవత్సరం అదే రొట్టెను తీసుకొచ్చి వదులుతారు.

## అల్లూరి 90% సబ్సిటిపై 24.000 క్వింటాళ్ల వరి విత్తనాలు పంపిణీ



**అడ్డతీగల :** అల్లూరు జిల్లాలోని 22. మండలాల్లో గిరిజన రైతులకు. 24.000/ క్వింటాళ్ల వరి విత్తనాలను ఖరీఫ్ సీజన్లో పంపిణీ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి. ఎస్ బి ఎస్ నందు తెలిపారు. రాజ్మా450. రాగులు141. అపరాల విత్తనాలు.364. వేరుశెనగ 648. క్వింటాళ్లు అందజేశామ న్నారు.జిల్లాలో దాదాపు61.000. ట్విట్టర్లో వరి పంట సాగు అవుతుందని వెల్లడించారు

## స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 39 వర్ధంతిని కేవీపీస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది



**ఎమ్మిగనూరు :** అనంతరం కేవీపీస్ మండల ప్రధాన కార్యదర్శి యస్. తిమ్మన్న అధ్యక్షతన ఈ యొక్క కార్యక్ర మాన్ని నిర్వ హించ డం జరిగింది అనంతరం కేవీపీస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసహాయం మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు సమాజంలో అణగారిన వర్గాల కోసం అహర్నిశం అలుపెరగని పోరాటం చేసిన మహా గొప్ప నాయకులని దళితులు పీడితులఅనేక సంక్షేమ పథకాలు పొందుపరచాలని అంటరానితనాన్ని కుల నిర్మూ ణాన్ని అంతమొందించాలని అనేక విధాలుగా పోరాటాలు చేసినటువంటి మహానీయుడు అని ఆయన కొనియాడారు అలాంటి వీరుని వర్ధంతి సభలను జరుపుకోవడం ఎంతో గర్వకారణ మని వారు కొనియాడారు భవిష్యత్తులో అలాంటి మేధావులు అడుగుజాడల్లో నడవాలని వారి ఆశయాలను ముందుకు కొనసాగించాలని. అన్నారు. భవిష్యత్తులోవర్ధంతి సభలు జయంతి సభలు వాడవాడల్లో వీధుల్లోనా జరుపుకోవాలని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో చర్మ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లిసుమాల ఆంథోనీ, చర్మ కళాకారుల సంఘం టౌన్ అధ్యక్షులు,సుమాల రాజు. KVPS నాయకులు, గుంటప్ప.సోగునూరురాముడు, రంగన్న. భాస్కర్. పుల్లల బాబు , దేవ దాసు , మహారాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు



**కర్నూలు :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు

## గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్)



**అనంతపురం :** అనంత పురం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ మహ నీయులు జగ్జీవన్ రామ్గొప్ప సంఘసంస్కర్త ,రాజకీయవేత్త. దేశ ఉప ప్రధానిగాను, మొట్టమొదటి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారు. కుల నిర్మూలన కోసం, సమాజంలోని అసమానతను నిర్మూలించడానికి కృషి చేశారు. మహానుభావుడు జగ్జీవన్ రామ్ ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ఎం ఓబులేసు కె వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధప్ప ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



**అనంతపురం :** గత ఐదు రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ గురై అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న తమ్ముడు సిద్ధప్పను ఆదివారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ కూడేరు మాజీ మండల కన్వీనర్ ఆదినారాయణ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగులకుంట రామాంజనేయులు సింగనమల టిడిపి సోషల్ మీడియా యాక్టివేషన్ ఎర్రి స్వామి తదితరులు సిద్ధప్పను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.సిద్దప్ప త్వరగా కోలుకోవాలని ఆకాంక్షింస్తూ ఎమ్మార్పీఎస్ కోడూరు మండల నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు

## అడ్డతీగల: ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పై ఎక్స్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఫైర్



**అడ్డతీగల :** రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పై. ఎక్స్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఫైర్ అయ్యారు.ఈమె అడ్డతీగలలో మీడియాకు విడుదల చేశారు. ఏడాది పాలనలో ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని అవినీతిలో రికార్డు సృష్టించారని ఆరోపించారు.గిరిజన గ్రామాల్లో సమస్యలు పట్టిం చుకోకుండా ప్రతిపక్ష నాయకురాలు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలతూటే ఉంటామని అన్నారు.

# అధిక వడ్డీల నుండి ప్రజలను కాపాడండి

### అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడిగా సాకే హరి

**అనంతపురం :** పేద ప్రజలను జలగల్ల పట్టిపీడిస్తున్న అధిక వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు.ఆదివారం ఆర్%డ%బి అతిథి గృహంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులు సమావేశమై అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన సాకే హరి ప్రధాన కార్యదర్శి సింగం సదశివ రెడ్డి మాట్లాడుతూ. కూలీల నుంచి మొదలుకొని వ్యాపార,ఉద్యోగస్తులు అధిక వడ్డీ బారిన పడి నలిగిపోతున్నారని వాపోయారు. దిన,వారం,నెల అధిక వడ్డీలు అన్యాయంగా దౌర్జన్యంతో వసూలు చేయడమే కాక భౌతిక దాడులకు తెగబడుతున్న వారిని శిక్షించాలన్నారు.అధిక వడ్డీ వ్యాపారస్తులకు భయపడి ఆత్మహత్యలు చేసుకోవడమే కాక కుటుంబాలను వదిలి



భయంతో ఊరు వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారంటే వీరి అరాచకాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చన్నారు.ఉద్యోగస్తులతో ఖాళీ చెక్కులు ప్రామిసరీ నోట్లు రాయించుకొని ఏటీఎం బ్యాంకు బుక్ లాగేసుకొని లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ బాధితులు ఎవరికైనా చెప్పుకుంటే అవమానమన్న భయంతో కృంగిపోతున్నారన్నారు పదివేలకు లక్ష రూపాయలు కట్టామని బాధితులు కన్నీటిపర్యంతమై చెప్పుకుంటుంటే బాదేస్తోందన్నారు. పోలీసులు సివిల్ కేస్ కోర్టుకెళ్లమని చేతులెత్తేయడంతో అధిక వడ్డీ వ్యాపారస్తులు మరింత రెచ్చిపోతున్నారన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల చేతిలో ఇప్పటికే మోసపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులను నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించాలని గ్రామాలు వదిలిపోవడం ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి పనులు చేసుకోరాదని కోరారు. కాల్ మనీ ఆగడాలను అరికట్టడానికి అదే స్థాయిలో పోలీసులు రాజకీయ నాయకులు చొరచూపాలన్నారు. ఏది ఏమైనప్పటికీ బాధితుల పక్షాన సమగ్రమైనటువంటి విషయాలు తెలుసుకొని న్యాయపరంగా అండగా ఉండడానికి అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ పని చేస్తుందన్నారు.అధ్యక్షుడు గా సాకే హరి ఉపాధ్యక్షులు గా డాక్టర్ దాసగానిపల్లి కుల్లాయప్ప,సాకే ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి గా సింగం సదాశివారెడ్డి, కార్యదర్శిగా జేఎం భాష,సహాయ కార్యదర్శి సుగమంచి శ్రీనివాసులు,కోశాధికారి మర్రెడ్డి మనోహర్ రెడ్డి, సభ్యులు రఫిక్ హమ్మద్,బిరామరాజు,మహమ్మద్రఫీక్,రాకెట్ల సూర్యనారాయణ, యేసు పాదం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### పీ4 తొలి సమావేశంలో రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్
### పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు పక్కా ప్రణాళికలు
### మార్గదర్శి - బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం
### 2029 నాటికి 100% అర్హులందరికీ ఇళ్ళులు

**కర్నూలు జిల్లా :** పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసె సింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి స్వర్ణాంధ్ర-పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్, పార్టనర్షిప్) తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మార్గ దర్శి - బంగారు కుటుంబాల ఎంపిక అర్హతలు పక్కాగా పరిశీ లించి లబ్దిదారులను ఎంపిక చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.2029 నాటికి నియోజకవర్గంలో 100% అర్హులం దరికీ ఇళ్ళులు తప్పనిసరిగా ఉండాలని, అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.



మున్సిపల్ పాఠశాలల స్థితిగతులను పరిశీలించి, అవసరమైన ఆధునికీకరణ పనులను చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని, పాతబస్తీలో విచ్చలవిడిగా ఉన్న కరెంట్ తీగల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట గోడలను శుభ్రపరిచి పెయింటింగ్ వెయ్యాలని, మొక్కలు నాటడం మరింత వేగవంతం చేయాలన్నారు. పార్కింగ్, వెండింగ్ జోన్ల ఏర్పాటు, పున్నమి రెస్టారెంట్ వెనుక ఖాళీ స్థలంలో వెండింగ్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు రహదారులపై ఆక్రమణలు తొలగించాలని, టిడ్కో గృహాల అభివృద్ధికి శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వం రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందు కెళ్తున్నామని తెలిపారు. తొలి సమావేశంలో పీ4 అమలు, ప్రధాన సమస్యల పరిష్కారం, అనేక అంశాలపై చర్చించామని వెల్లడించారు. భవిష్యత్తులో పేదరికం లేని సమాజాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పీ4 ద్వారా సంక్షేమ పథకాల కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడం వంటివి మార్గదర్శులు బాధ్యత తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ,డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి,తహశీల్దార్ రవికుమార్,మేనేజర్ యన్. చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, సిఎంఎం భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్,సూపరింటెండెంట్లు,తదితరులు పాల్గొన్నారు

## దళితరెవెన్యూ అధికారిని తలలు తీస్తా అని వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎరుకుల మోపిరి సూర్య డిమాండ్

**ఆదోని :** ఆదోని లో యస్ కె డి కాలనీ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ఆఫీస్ విలేకరుల సమావేశం లో మోపిరి సూర్య మాట్లాడుతా ఆదోని టీడీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి , దళిత గిరిజన లపై జరుగుతున్న దాడులు ఒక్కొక్కటి గా బైటకు వస్తుంది. ఏకంగా తహసీల్దార్ గారికి ఫోన్ చేసినేను చెప్పిన! డీలర్కి బియ్యం ఎత్తించాలి.. నా మాట కాదని వేరే వ్యక్తులకు ఇస్తే తలలు తెగుతాయని అని ప్రభుత్వ అధికారిని బెదిరింపులు పాల్పడుతున్నారంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, నియతృత్వ పరిపాలన ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. ప్రభుత్వ అధికారిని మండల మేజిస్ట్రేట్ స్థాయి అధికారిని ఇలా బెదిరించారంటే సామాన్య చిరు ఉద్యోగుల అలాగే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలే అర్థం చేసుకోవాలి. అలాగే మొన్న



గిరిజనులపై దాడి చేశారు.! నిన్న ప్రథమ పౌరుడు సర్పంచ్ చంద్రశేఖర్ గారిని తన కాళ్ళ దెగ్గర నించో అని అవమానించింది.ఈరోజు ఒక దళిత రెవిన్యూ అధికారిని నా మాట వినవా అంటూ ఏకంగా రప్ప రప్ప అంటూ తలలను తెగుతాయి అంటున్నారు.!ఎవరు మీరంతా ఎక్కడ్నుంచి వచ్చారు మా ఆదోనికి మాపై ఎందుకు దాడులకు పాల్పడుతారా...?ఈ నాయకురాలు తన రాజకీయ ఉనికి కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారాని ఇలాంటి కూటమి ప్రోత్సహించకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో దళిత గిరిజన ప్రజలు రోడ్డులమీదకు వచ్చి ధర్నాలు చేస్తారాని ప్రభుత్వం వెంటనే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము!

## మహిళల ఆత్మగౌరవం కాపాడతాం- ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని :** ఆదోని పట్టణంలోని అమరావతి నగర్ లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం జరిగిన భూమి పూజ కార్యక్రమం లో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ మహిళ లు వ్యక్తిగత మరుగుదొడ్లు లేక బహిర్భూమికి వెళ్లాలంటే బయటికి వెళ్లే పరిస్థితి నుంచి వాళ్ల ఆత్మగౌరవం కాపాడాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించాలని ఉద్దేశంతో అమరావతి నగర్ లో మహిళల కోసం ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం కోసం 15 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని , దీనితోపాటు ఇంకా పట్టణంలో ఆరు చోట్ల ఇలాంటి మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ పథకం పేరుతో మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతుందని, ఆదోనిలో పట్టణంతో పాటు అనేక గ్రామాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేసి మహిళలు ఎక్కడైతే ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్నారో ప్రతిచోట మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామని అలాగే ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం వారికి నేరుగా 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గూగూడులో మద్యం విక్రయాలు బంద్... డీఎస్పీ వెంకటేశులు



**అనంతపురం :** నార్పల మండల పరిధిలోని గూగుడు గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు మద్యం విక్రయాలు బంద్ చేయడం జరిగింది గూగుడు గ్రామంలో ఉన్న మద్యం దుకాణాన్ని శనివారం నుంచి బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు మూసి వేయడం జరుగుతుందని గూగూడు లోకి బయట నుంచి మద్యం తెచ్చిన గూగుడులో ఎక్కడైనా రహస్యంగా మద్యం విక్రయించిన కఠిన చర్యలు తప్పవని గూగుడులో ఎక్కడైనా మద్యం విక్రయాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ వెంకటేశులు ఓ ప్రకటనలో తెలిపారు. గూగూడు గ్రామం మొత్తం ఎక్కడికడ నిఘానేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## అల్లూరులో నమోదైన వర్షపాతం వివరాలు



**అల్లూరు జిల్లా :** అల్లూరు జిల్లాలో 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలను జిల్లా జిల్లా గణాంకధికారి మురళీకృష్ణ ఆదివారం తెలిపారు. అత్యధికం ముంచంగి పుట్టులో 58.2 మిల్లీమీటర్ నమోదయింది. పెద్ద బైళ్ళు 20.2, అరకులో 16.4, చింతూరులో 16.4, వరవర రామచంద్రపు రం లో 14.6, హకుంపేటలో 10.2, జి మాడుగుల లో 9.4, అడ్డతీగలలో 9.2, గంగవరంలో 8.6, వై రామవరం లో 8.2, దేవీపట్నంలో 7.6, మిల్లీమీటర్లు నమోదైనట్లు వెల్లడించారు

## అడ్డతీగల: రేణుక ఎల్లమ్మ బోనాల సమర్పణ



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలం వేటమామిడి లో ఉన్న రేణుక ఎల్లమ్మ, చిన్న మస్తా దేవి లకు ఏకాదశి సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళా బోనాలు సమర్పించారు. అర్చకుడు రాజారెడ్డి, ఆధ్వర్యంలో బోనాలతో మహిళలు ఊరేగింపు చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు భారీ ఏర్పాటు చేశారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చింతలపూడిఎమ్మెల్యే రోషన్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేస్తున్న ఏ ఎన్ ఎన్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు జిల్లా** : ఏలూరు జిల్లా. చింతలపూడి నియోజక వర్గం కూటమి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పైన అసత్య ఆరోపణలు చేస్తున్న ఏ ఎన్ ఎన్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి అని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన కూటమి నాయకులు పట్టణ అధ్యక్షులు తాటి అప్పారావు మాట్లాడుతూ.మీడియా వ్యవస్థ అనేది సత్యాలు ప్రచారం చేయాలి గాని అసత్య ప్రచారాలు చేయకూడదు.తప్పుడు ప్రచారం చేస్తున్న ఒక మీడియా వలన మిగిలిన మీడియా వారిమీద కూడా నమ్మకం పోయేలా వుంది,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గారు రాజకీయాలు రాకముందే మిషన్ హోప్ అనే స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేశారు విదేశాలు నుండి పెట్టుబడి దారులని తీసుకొని వచ్చిన ఘనత మా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గారిదే అలాంటి మా దళిత ఎమ్మెల్యే మీద అసత్య ఆరోపణలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎస్ వి మోహన్ రెడ్డి



**కర్నూలు :** స్వాతంత్ర సమర యోధుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆర్ ఎస్ రోడ్డు సర్కిల్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి గారు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహానుభావుల వర్ధంతిలను పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు జయంతు లను ఏ విధంగా నిర్వహిస్తారో వర్ధంతులను కూడా అదే విధంగా జరిపి మహానుభావులు చేసినటువంటి గొప్ప త్యాగాలను ప్రజలకు తెలిసే బాధ్యత మనపై ఉందని వారిని కొనియాడుతూ స్వతంత్ర సమరయో ధుడు సంఘసంస్కర్త రాజకీయవేత అతి చిన్న వయ సులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు భారతదేశ మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అతను ఎన్నో సామాజిక సేవలు నాయం రాజ్యాంగంలో పొందుపరచబడిన దానిని నిర్ధారించాడు 40 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు ముఖ్యంగా అతను 1971 ఇండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు భారతదేశంలో హరిత విప్లవం విప్లవాన్ని భారత వ్యవసాయాన్ని ఆధునికంచడంలో తన రెండు పదవీకాలంలోనే కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని ఏరుపడకుండా చూశాడు

## భక్తులతో కిక్కిరిసిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి



**ఆలూరు :** ఆదివారం సందర్బంగా దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## వైసిపి పార్టీ నేతలపై రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఫైర్



**అడ్డతీగల :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎక్స్ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ ( బాబు). రంపచోడవరం ఎక్స్ ఎమ్మెల్యే. నాగులపల్లి ధనలక్ష్మి పై ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఫైర్ అయ్యారు. రంపచోడవరం లో ఆమె ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వైసిపి పార్టీ నాయకులకు అరాచకాలను దుయ్యబట్టారు. ప్రజలు తమపై చూపుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇటువంటి ఆసత్యమని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై బురద వాగ్దానాలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :** ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, టీడీపీ నాయకులుఅనంతపురం జిల్లా కుందుర్పి మండలం వడ్డీపాళ్యం గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని అత్యంత ప్రతిష్ట కలిగిన గుడిబండ ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు వారికి అందుతున్న సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి చెందిన భూమి రెండున్నర ఎకరాలు మాత్రమే పొలం ఉండగా ఆన్లైన్లో మాత్రం 30 ఎకరాలు చూపిస్తోందని దాంతో ఆ కుటుంబానికి రావాల్సిన ప్రభుత్వ పథకాలు అందటం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అక్కడే తహసీల్దార్ ను పిలిచి వెంటనే వారికి ఆన్లైన్లో అదనంగా ఉన్న భూమిని తొలగించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు

# క్షమాగుణం ఓ శక్తివంతమైన ఆయుధం !

**(07 జూలై "ప్రపంచ క్షమాగుణం దినం" సందర్భంగా)**

మనకు చెడు చేసిన వ్యక్తి మన ఆదీనంలోకి వచ్చినపుడు వారిపై హానికరమైన లేదా ప్రతీకార చర్యలకు పూనుకోకుండా వదిలేయడాన్ని 'క్షమాగుణం', 'మన్నించడం', లేదా 'క్షమ' అంటాం. క్షమాగుణం ఓ శక్తివంతమైన ఆయుధం. క్షమాగుణంతో సంతోషం, ఆరోగ్యం సిద్ధిస్తాయి. అందువల్లనే "క్షమయా సాధ్యతే సర్వమ్" అన్నారు పెద్దలు. తనయపైకి రాయి విసిరిన వ్యక్తికి తియ్యనైన ఫలాలను ఇచ్చే వృక్షం, భూమాత ఓర్పును క్షమాగుణానికి నిలువెత్తు నిదర్శనం. 'క్షమయా ధరిత్రి' అని వింటున్నాం. భూమాత క్షమాగుణానికి ప్రతీకగా నిలుస్తున్నది. పొరపాటు చేయడం మానవ సహజ గుణం. క్షమించడం దైవగుణం. మంచి పౌరులకు ఉండవలసిన గుణాల్లో క్షమాగుణం కూడా ప్రధానమైనది. క్షమాగుణం వల్ల క్రోధం నశిస్తుంది.

**ప్రపంచ క్షమాగుణం దినోత్సవం:**

మనిషికి శాంతి, మనసుకు ప్రశాంతత కావాలి. క్షమాగుణం వల్ల మానసిక ప్రశాంతత కలగడం, అనవసర ఒత్తిడి నుంచి బయట పడడం, అనవసర గొడవలు తగ్గి మానవ సంబంధాలు మెరుగుపడడం జరుగుతుంది. సమస్త జంతువుల్లో మనిషికి మాత్రమే క్షమాగుణం ఉంటుంది. క్షమాగుణం ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌర సమాజం ప్రతి ఏట 07 జూలై రోజున "ప్రపంచ క్షమాగుణం దినం (గ్లోబల్ ఫర్గివ్‌నెస్ డే) పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. క్షమాగుణం ప్రాధాన్యాలను అవగాహన పర్చడం, దాని ప్రయోజనాలను వివరించడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ దినోత్సవం ఉపకరిస్తుంది. క్షమించే వారిని చేతకాని వాడిగా చూస్తున్న సమాజం మనది, కాని అది ఒక అసమానమైన గొప్ప గుణం అని తెలుసుకోవాలి. క్షమాగుణం లేని వారిలో ఆందోళన, ఒత్తిడి, బిపీ, అసహజ భావోద్వేగాలు, ఆవేశాగ్ని, నిరాశలు పెరుగుతూ మానసిక ప్రశాంతత, జీవన సమతుల్యతలు తరుగుతాయి.

**క్షమించడం ఓ స్వయం నియంత్రణ:**

క్షమించడమనేది ఒక స్వయం నియంత్రణ. పశ్చాత్తాప బుద్ధి కలిగిన వాడికి క్షమాగుణం విలువ తెలుస్తుంది. నటించే వారికి క్షమాభిక్ష దుష్ఫలితాలను ఇస్తుంది. దోషికి తగిన శిక్ష విధిస్తేనే అది అతడిని నిర్దోషిగా మార్చుతుంది. ఓరిమికి పరాకాష్ఠ క్షమాగుణమే. ఇది ధీరుల, జ్ఞానవంతుల లక్షణం. ఎవరు కోపగించుకున్నా తాను నిబ్బరంగా ఉంటూ, కఠినమైన మాటలు పలికినా విననట్లు జవాబు ఇవ్వకుండా ఉండడం, అవమానం పొందినా మనసులో పెట్టుకోకుండా ఉండడం, ఆ వ్యక్తిని క్షమించడం లాంటి లక్షణాలు క్షమించే వారికి ఉంటాయి. క్షమాగుణంతో పాటు సహనశీలత ఉన్న వారు దైవ సమానులుగా భావించబడుతూ, మనిషిని మహాత్మున్ని చేస్తాయి. పగ వల్ల పగ పోదని గమనించాలి.పగపై నీళ్లు చల్లే గుణమే క్షమాగుణం. క్షమాగుణం ఉన్న వారిలో పగ, కోపం లాంటివి ఉండవు. కోపంలోనూ, పగలోనూ చేసే పనులు విధ్వంసకరంగా, అత్యంత చెడు చేసేవిగా, మానవ సంబంధాలను తుంచేవిగా ఉంటాయి. అపకారికి ఉపకారం చేయడమే క్షమాగుణం అనబడుతుంది. క్షమాగుణం ఆచరణయోగ్యమే కాని అసాధ్యం కాదు. లౌకిక జీవితంలో సుఖశాంతులకు, ఆధ్యాత్మిక జీవితంలో ఉన్నతికి ఉపయోగపడేది క్షమాగుణమే. ఓర్పు, క్షమ, శాంతి అనే గుణాలు జీవితాన్ని అర్థవంతంగా చేస్తాయి. బలహీనుడు ఎన్నడూ క్షమించలేడు, క్షమాగుణం బలవంతుడి లక్షణం. క్షమాపణ మన హృదయాలను, ఆత్మను స్వేచ్ఛగా మార్చుతుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో కొనసాగుతున్న బిజెపి.....**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**





**జంగపల్లి** జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత, భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు . తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణ వద్ద 11 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుం దన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు.వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తూరి శ్రీనివాస్, 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి, బండి స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇమామ్ హుసేన్ త్యాగం ప్రేరణ కావాలి

**ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్**
**ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ**



**కరీంనగర్ :-**నగరంలోని పురాతన జామా మసీదు వద్ద ఆశిరా?నా వద్ద పదవ మొహర్రం యౌమే అషూర సందర్భంగా ఎంఐఎం పార్టీ సిటీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ ఖమరుద్దీన్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హాజరై షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీరీల వద్దకు వచ్చిన యావత్తు ప్రజానీకానికి, కుల, మతాల కతీతంగా షర్బతును పంపిణీ చేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ రాక్షస పాలకులకు ఎదురు నిలచి ధర్మాన్ని, ప్రజా హక్కులను కాపాడడం కోసం, మహనీయ మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు చేసిన మహోన్నత త్యాగాలు ప్రపంచానికి చాటాయన్నారు. ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు దుర్మార్గాలు, దౌర్జన్యాలపై పోరాడుతూ ప్రాణాలతో సహా సర్వస్వాన్నీ అర్పించిన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని ముహర్రం సందర్భంగా గుర్తుచేశారు. ధర్మపరిరక్షణ కోసం సమాజానికి అండగా నిలిచేందుకు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి అన్నారు. ఇమామ్ హుస్సేన్ ప్రాణత్యాగం వెనుక ఒక మహోన్నత లక్ష్యం ఉంది.. దాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నించడమే అమరులకు మనమందించే అసలైన నివాళి అని చెప్పారు. మొహర్రం సందర్భంగా ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ఎంఐఎం ఆధ్వర్యంలో షర్బతును ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా నిర్విరామంగా పంపిణీ చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. షా సాహబ్ మొహల్లకు చెందిన దివంగత మాజీ కౌన్సిలర్ సయ్యద్ హఫీజోద్దీన్ ఖాద్రి సుమారు 1990వ సంవత్సరంలో జామా మసీదు అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి ఈ బృహత్తర షర్బత్ పంపిణీ కార్యక్రమం మొదలైందని, నాటి నుంచి నేటి వరకు కొనసాగింపుగా ఎంఐఎం ఆధ్వర్యంలో ఈ షర్బత్ పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, సయ్యద్ నదీమ్, యూసుఫ్ బాబా, ఆయూబ్ ఖాన్, అబ్దుల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

## కర్నూలు జిల్లాలో వ్యవసాయ కూలీకి 50 లక్షల వజ్రం

**తుగ్గలి :** కర్నూలు జిల్లాలో ఓ వ్యవసాయ కూలీ పంట పండింది. తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన ఓ కూలీకి వ్యవసాయ పనులు చేస్తుండగా వజ్రం దొరికింది.మట్టి పనులు చేస్తున్న సమయంలో భూమిలో తనకు మిల మిల మెరిసిపోతున్న వజ్రం కనిపించింది. అయితే అది రాయి అనుకున్న ఆ కూలి దానిని వ్యాపారి దగ్గరకు తీసుకెళ్లి చూపించాడు. అది రాయి కాదని వజ్రం అని.. తనకు పది లక్షలకు అమ్మాలని వ్యాపారి కోరాడు. దీనికి నిరాకరించిన ఆ కూలి వజ్రాన్ని తన వద్ద ఉంచుకున్నాడు. బహిరంగ మార్కెట్లో ఈ వజ్రం విలువ 50 లక్షలు ఉంటుందని అంచనా. వజ్రం కొనుగోలు కోసం కూలీ ఇంటికి వ్యాపారులు క్యూ కట్టారు. ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొలకరి జల్లులు పడగాన అక్కడి ప్రజలు వజ్రాల కోసం పొలాలను జల్లెడ పడతారు. ప్రత్యేకంగా జొన్నగిరి, తుగ్గలి, ఎర్రగుడి, పగిడిరాయి లాంటి తదితర గ్రామాల్లో వజ్రాల కోసం పరుగులు తీస్తుంటారు. ఒక వజ్రం దొరికితే చాలు లైఫ్ సెట్ అయిపోతుందని పొలాల్లో వేట కొనసాగిస్తుంటారు. ఆ ప్రాంత ప్రజలే కాదు ఇతర రాష్ట్రాల వారు సైతం ఉమ్మడి కర్నూలు జిల్లాకు వచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు.కర్నూలు జిల్లాలో ఓ వ్యవసాయ కూలీ పంట పండింది. తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన ఓ కూలీకి వ్యవసాయ పనులు చేస్తుండగా వజ్రం దొరికింది. మట్టి పనులు చేస్తున్న సమయంలో భూమిలో తనకు మిల మిల మెరిసిపోతున్న వజ్రం కనిపించింది. అయితే అది రాయి అనుకున్న ఆ కూలి దానిని వ్యాపారి దగ్గరకు తీసుకెళ్లి చూపించాడు. అది రాయి కాదని వజ్రం అని.. తనకు పది లక్షలకు అమ్మాలని వ్యాపారి కోరాడు. దీనికి నిరాకరించిన ఆ కూలి వజ్రాన్ని తన వద్ద ఉంచుకున్నాడు. బహిరంగ మార్కెట్లో



ఈ వజ్రం విలువ 50 లక్షలు ఉంటుందని అంచనా. వజ్రం కొనుగోలు కోసం కూలీ ఇంటికి వ్యాపారులు క్యూ కట్టారు.

## జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఆదోని :** జూలై 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని లిస్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న పిఎస్.గోపాల్ సహాయ కార్యదర్శి డి లక్ష్మన్న మండల కార్యదర్శి బి వీరారెడ్డి వీరు మాట్లాడుతూ నందు ప్రజాశక్తి ఆధ్వర్యంలో ప్రచురించిన సార్వత్రిక సమ్మె ప్రత్యేక సంచికను విడుదల చేసి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్పు చేస్తూ తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు లేబర్ కోడ్స్ అడ్డుకోవడం కార్మికుల పోరాటం వల్లే సాధ్యమవుతుందని తెలియజేశారు 2020 నుండి పోరాటాల వల్లనే లేబర్ కోడ్స్ అమలు కాకుండా అడ్డుకోవడం జరుగుతుందని తెలియజేశారు జూలై 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కార్మికు లకు



నష్ట దాయకమైన విధానాల్ని అడ్డుకోవడం సాధ్యమవు తుందని తెలియజేశారు. అలాగే 8 గంటల పని విధానం రద్దు చేసి 10 గంటల పెంపు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. కార్మికుల ఉద్యోగులు దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు సమ్మె చేయడం జరుగుతుందని ఈ సమ్మెలో కార్మికుల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము

# 311వరోజు అన్నదానం



**నార్కెట్ పల్లి:** మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో 311 రోజున ముప్పిడి జానీ పుట్టినరోజు న 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది ఈ తొలి ఏకాదశి నా పుట్టినరోజు నా అన్నదానం జరిపించడం వలన మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అని జానీ చెప్పారు. 311రోజులుగా ఏకాదటిగా ప్రతిరోజు అన్నదానం జరుపటం గొప్ప నిబద్ధత వున్నా శకల్పం అని తెలియజేసాడు.ఈ స్థలం నిరుపేద వారి అడ్డా అని కొనియాడారు.ఇలాగే మీ మనం అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుటున్నాను.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘాల అధ్యక్షునికి పరామర్శ



**రామన్నపేట:** ఉమ్మడి నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, యాదాద్రి భువనాగిరి జిల్లా, రామన్నపేట మండలం లోని సిరిపురం గ్రామ చేనేత సహకార సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పం రామేశ్వరం కు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హైదరాబాదులోని రామేశ్వరం ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని పూర్తి ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రామన్నపేట-వలిగొండ మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



**నార్కెట్ పల్లి :**ఆదివారం నార్కెట్పల్లి పట్టణానికి చెందిన అలుగుబెల్లి నాగిరెడ్డి తండ్రి అలుగుబెల్లి పిచ్చి రెడ్డి అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని,పార్ధివ దేహాన్ని సందర్శించి వారికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించిన,నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మరియు మేడబోయిన రాంబాబు ముక్కెర మహేష్ దూదిమెట్ల వెంకటేశ్వర్లు గుండ్రెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**మహబూబాబాద్ :** ఈనెల 8వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మహబూబాబాద్ జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల నిమి త్తం శంకుస్థాపన కొరకు వస్తున్న సందర్భంగా ఈనెల 7వ తేదీన జరగబోయే ప్రజావాణి నీ రద్దు చేస్తున్నట్లుగా ఇట్టి విషయాన్నిప్రజలుగమనించగలరు అని జిల్లాకలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మీడియాకు తెలిపారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**రామన్నపేట :**యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఆదివారం రోజు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి జంగిలి సత్య నారా యణ యాదవ్ ఆధ్వ ర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ చారి, సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, ఉపాధ్యక్షులు బట్టే రమేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ముగ్గు నరసింహ, చిన్నపాక స్వామి, కందుల నరసింహ పాల్గొనడం జరిగింది.

# మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం



**రామన్నపేట:**యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యామని, విద్యార్థులు తరగతులకు తప్పక హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలోకి అడ్మిషన్ పొందలేకపోయిన విద్యార్థులు కళాశాలలో తమ పేరు నమోదు చేసుకోవాలని, వారికి ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ తర్వాత జరిగే దోస్త్ లో అడ్మిషన్ కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు కూడా తరగతులకు సక్రమంగా హాజరు కావాలని కోరారు.

# యువత సహకార రంగం వైపు మళ్ళే విధంగా కృషి

**హైదరాబాద్:** రాబోయే కాలంలో యువత సహకార రంగం వైపు మళ్ళే విధంగా కృషి చేస్తున్నామని టిజిసియు చైర్మన్ మానాల మోహన్రెడ్డి అన్నారు. బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ కో ఆపరేటివ్ యునియన్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బేగంపేట ప్రభుత్వ డీగ్రీ కళాశాల, నిజాం కళాశాల విద్యార్థులకు నెల రోజులపాటు సహకార సంఘాలు వాటి ప్రాధాన్యతపై శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి సర్టిఫికెట్, మెమొంటోలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మనాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సహకార రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఐక్యరాజ్యసమితి 2025ను కో ఆపరేటివ్ సంవత్సరంగా



ప్రకటించిందని గుర్తుచేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి యువత సహకార రంగంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్టర్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటిస్ తెలంగాణ, కో ఆపరేషన్ కమిషనర్ కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... సహకార వ్యవస్థ, ప్రజల మధ్య ఉన్న అగాధాన్ని తొలగించేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే తరాన్ని సహకార వ్యవస్థ వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకుంటాన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రిజిస్టర్ గురుజాల శ్రీనివాసరావు, టిజిసియు ఎండి కెవిఎన్ అన్నపూర్ణ. నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ ఎవి రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి సేవ చేయడంలోనే వైద్యుడికి నిజమైన ప్రతిఫలం : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్:** వైద్యులు, అవార్డుల అందుకోవడం కన్నా, మానవాళికి నిస్వార్థంగా సేవ చేయడంలోనే వైద్యుడికి నిజమైన ప్రతిఫలం ఉందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సీఎస్), హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమానికి తెలంగాణ గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ కు ఘన నివాళులు అర్పించారు, ఆయన పోషించిన కారుణ్య , నైతిక ఆరోగ్య సంరక్షణ వారసత్వాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా వైద్యుల అవిశ్రాంత అంకితభావాన్ని ప్రశంసించినారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుండి అవార్డులు అందుకున్న రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ కన్వీనర్ డాక్టర్ విజయ్ భాస్కర్, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కీర్తన, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, రెడ్ క్రాస్ సొసైటీ సీఈఓ శ్రీరాములు, వైఎస్ రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిగాచి పరిశ్రమ ప్రమాద భాదిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలి : పాలడుగు భాస్కర్

**హైదరాబాద్:** సిగాచి పరిశ్రమ ప్రమాద భాదిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. , పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని , వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్, టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు బోసు మాట్లాడుతూ.. ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక పారిశ్రామిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అన్నారు. సిగాచీ ఫార్మా కంపెనీలో జరిగిన ఘటనలో 41 మంది మరణించ గా 50 మందికి పైగా క్షతగాత్రులు అయ్యారని, 5 రోజులు గడిచినప్పటికి ఇంకా 10 మంది కార్మికులు ఆచూకి దొరకక పోవడం బాధా కరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పరిహారం ప్రకటించి,చికిత్స అందించాల్సిన కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయకపోవడం భాదక రమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున లక్షరూపాయలు ప్రకటించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టియుసిఐ నాయకులు కె.సూర్య మాట్లాడుతూ..సులభతర వ్యాపారం పేరుతో పాలకులు తీసు కొస్తున్న విధానాల వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు.తనిఖీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిసు_న్నారన్నారు. అనంతరం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించడం జూలై 12న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలో హైదరాబాద్లో ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు చుక్క రాములు, వివిధ సంఘాల నాయకులు ఎంశ్రీనివాస్, వంగూరి రాములు, జె. వెంకటేష్, ఎస్.రమ, ఎస్ఎల్. పద్మ, వి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

**హైదరాబాద్:** తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం రూపోదించి కళాకారుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు .తెలంగాణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉండి వారి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కళాకారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు . తెలంగాణ కళాకారుల సమస్యలు పరిష్కరించాలని వెంటనే సమగ్ర సాంస్కృతిక విధానం తీసుకురావాలని జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రవీంద్రభారతి తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుల కార్యాలయ ప్రాంగణం లో కళాకారుల ప్రదర్శనలతో తెలంగాణ జానపద సకల కళల కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ నినాదాలతో రవీంద్ర భారతి ప్రాంగనాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు జానపద కళాకారుల జాక్ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే మాట్లాడుతూ..11 ఏళ్లుగా తెలంగాణ ప్రభుత్వాలు కళాకారుల సమస్యలు చర్చించేందుకు ముందుకు రాలేదని తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం లో కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని, కళాకారులకు పింఛన్లు ఇవ్వాలని తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని రవీంద్రభారతి లో ప్రజా కళలకు




ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు పాలకులు కళాకారులను ఉపయోగించుకుని కరివేపాకు లా తీసివేసినారని అన్నారు దీనజనోద్ధరణకే తాము పుట్టినట్లుగా పోజులు పెట్టి అడ్డగోలుగా హామీలిచ్చి పదువులకోచ్చి పేద కళాకారులను ఉద్యమకారులను , గ్రామీణ జానపద యక్షగాన కళాకారులను “వాడుకోవడం తప్ప కళాకారులను ఆదుకోవడం లో..12 ఏళ్ల పాలకుల పాపమే కళాకారుల శాపమైంది అని అన్నారు న్యాయం చేసేదెవరు? పాలకులంతా ఒకే తాను గుడ్డలే.. అని రుజువైందనిఅన్నారు కళాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే..భాషా సాంస్కృతిక శాఖ 11 ఏళ్లుగా నియంతృత్వం కోనసాగుతుందని ఇలా ఉండడాన్ని ఉపేక్షించిన ఈ ప్రభుత్వాలదే తప్పు అని అన్నారు తక్షణమే వారిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు 11 ఏళ్లుగా సంక్షేమం ఎరుగని కళాకారులు ? అని అన్నారు.తక్షణమే సమస్యలు చర్చించేందుకు ముందుకు రావాలని కోరారు అందుకు తెలంగాణ ప్రోహిభిషన్ ఎక్సైజ్ పర్యాటక , బాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి వినతి పత్రం అందజేశారు కళాకారుల సమస్యలు విని అతి త్వరలో..తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు పింఛన్లు మంజూరు చేస్తామని కళాకారుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం నుండి చోరవతీసుకుంటానని కళాకారులకు సత్వర న్యాయం చేయాలని నావైపు నుండి ప్రయత్నం చేస్తానని అన్నారు. మాజీ యం ఏల్ ఎ కటకం మృత్యుంజయ గారు మాట్లాడుతూ కేరళ కర్ణాటక లా జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సినిమాను రూపుది ద్దాలని హైదరాబాద్ ఫిలిం ఫెస్టివల్ తెలంగాణ ఫిలిం ఆర్కేవ్స్ నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కృషి చేయాలన్నారు. తెలంగాణ లో ఆగష్టు 22 న జానపద దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది కళాకారులు హాజరయ్యారు .

# బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## పండగల సాయన్న జీవితం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి:**పరిగి పట్టణంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పండుగల సాయన్న జయంతి సందర్భంగా అతని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడు తూ స్వతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయ సాధకుడు అనాగరిక వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త హరిత విప్లవంలో కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ సేవలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో పేదరికంతో అలమటిస్తున్న ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు పండగల సాయన్న అని అన్నారు.ఈ కార్యక్ర మంలో సిద్ధాంతి పార్థసారథి, ఏఎంసీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఆంజనేయులు, వైస్ చైర్మన్ అయుబ్, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ,కాంగ్రెస్ నాయ కులు వెంకట్ రాములు, రామకృష్ణారెడ్డి,



చిన్న నరసింహులు, ఆనందం, నజీర్, జగన్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాలలోకి రావాలి : ఎంపీ ఈటల



**హైదరాబాద్:** ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజల కోసం నిరంతరం శ్రమించడంలో వెనుకంజ వేయని పార్టీ భాజపా అని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి మల్కాజ్గిరి జిల్లా మచ్చ బొల్లారం డివిజన్ బీఆర్ఎస్ యూత్ లీడర్ అక్కపల్లి నవీన్ రెడ్డి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ చేరారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో యువకులకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేయనున్నట్లు , ఆ దిశగా రాజకీయాలలో యువత మరింత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్, మచ్చ బొల్లారం డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, భాను ప్రకాష్, మాణిక్ రెడ్డి, మల్లికా, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మోపాల్ ఎస్ఐగా సుస్మిత



**నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా మోపాల్ ఎస్ఐగా సుస్మిత ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ సీపీ సాయి చైతన్య ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మోపాల్ ఎస్ఐగా గతంలో విధులు నిర్వహించిన యాదగిరి గౌడ్ వి ఆర్ అటాచ్ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానని ఆమె అన్నారు. మండల పరిధిలో పేకట మరియు అసంఘిక కార్యకర్తలు ఎవరైనా పాల్పడితే వెంటనే సమాచారం అందించండి వారి వివరాలు గోపిక ఉంచబడతాయని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదు వాహనాల సంఖ్యలో పెట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**చండూరు:** కమిషనర్ దేవదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం శ్రీ రామలింగేశ్వర స్వామి తుమ్మలపల్లి దేవస్థానం లో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దేవాలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు చేసి, ఘనంగా పూజలు నిర్వహించారు. తదుపరి దేవాలయ ప్రాంగణం నందు రావి చెట్టు, మర్రిచెట్టు, వేప చెట్టు, కానుగ చెట్లు, ఖర్జూర చెట్ల మొక్కలను నాటారు. వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ స్వామివారి ప్రసాదమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ధర్మకర్తలు బోయపల్లి రాములు, జిల్లా నరసింహ, కురుపాటి వెంకటమ్మ, ముత్తయ్య, ఆలయ కార్యనిర్వ అధికారి అంబటి నాగిరెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, చండూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కురుపాటి శేఖర్, గుండ్రెడ్డి సంజీవరెడ్డి, గుండ్రెడ్డి సురేందర్ రెడ్డి, కురుపాటి సుదర్శన్, కురుపాటి నాగరాజు, భూతరాజు లింగయ్య, నాంపల్లి వెంకటేష్, ఆలయ అర్చకులు కారువంగ శంకర్ శర్మ, హరి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ



**చండూరు :** మున్సిపాలిటీ లోని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో కాంతి ఫౌండేషన్ హైదరాబాద్ స్థాపకులు కందుకూరి రాము సహకారంతో నోట్ బుక్స్, పాఠశాల ఉపకరణ సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్, తండు వెంకన్న, గంజి హరిదాస్, గంట వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు పార్టీ న్యాయం చేయాలి

### కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు



**ఎల్బీనగర్:** ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నాయకులకు కాకుండా, బిఆర్ఎస్ పార్టీ పై పోరాటం చేసి ఎన్నో కేసులు ఎదుర్కొన్న కాంగ్రెస్ వాదులకే పార్టీ తగిన న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాల అబ్జర్వర్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి నీ వక్కలంక శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ మారకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉండి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజాక్షేత్రంలో పనిచేసిన కార్యకర్తకు న్యాయం చేయాలని అన్నారు.ముఖ్యంగా అతి తక్కువ సంఖ్యలో ఉన్న బ్రాహ్మణ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. శివసేనారెడ్డి సానుకూలంగా స్పందించి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీలో నిరంతరాయంగా పనిచేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు పదవులు వచ్చే విధంగా వారిని తృప్తిపరిచే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు స్వరూప్ రాజు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

### సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
### -దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హైదరాబాద్:** జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానెల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజ మెత్తారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సానిక్ తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావుండ్లపల్లి కిరణ్ (నవతెలంగాణ), ఆకోజు సాంబయ్య (ఆర్టిఐ నీఘా), బాదం సురేష్ (వాయిస్ ఆఫ్ వార్డ్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామిదాసు (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలి

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చెయ్యాలని సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నాడు.ఆదివారం అంబర్ పేట్ జోన్ ఆఫీసులో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోకి మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తూ ఉన్నాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ కార్మికుల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తే. ప్రస్తుతం ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అయినా అంబానీ ఆదానిలా కోసం కార్మిక చట్టాలు మారుస్తూ కార్మికులకు హక్కు లేకుండా చేస్తున్నాడు. ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసి 12 గంటలు పని చేయాలని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నాడు. ప్రభుత్వ రంగంలోని రైల్వే,పోస్టల్,బ్యాంకింగ్, నవరత్నానీలో కంపెనీలైన 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనులు చేపడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల హక్కులపై దాడి చేస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతా ఉంటే మన దగ్గర పెట్రోలు,డీజిల్, గ్యాస్,రేట్లు పెరుగుతున్నాయి. ఇవన్నీ ప్రజలకు అర్థం కాకుండా ఉండడానికే మత రాజకీయాలు చేస్తున్నారూ. కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్లా చట్టాలని వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీన కార్మిక సంఘాల పిలుపు ను అందుకొని దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా మహేందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. అంబర్ పేట్ లో సిపిఎం పార్టీ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూసి పరివాహక ప్రాంత ప్రజల్ని ఇండ్లను కూల్చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం భూములు గుంజుకునే ప్రయత్నంలో భాగమే ఈ సుందరీ కరణ అని అన్నారు. ఈ సమావేశాల్లోనే నూతన కమిటీ ఎన్నిక జరిగింది . మరోసారి అంబర్ పేట్ సిపిఎం పార్టీ కన్వీనర్ గా మహేందర్ ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులు గా జి రాములు, ఎల్ సోమయ్య,షబానా బేగం, md అఖిల్, బి సుబ్బారావు, నాగేందర్, నిరంజన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అంబర్ పేట్ పార్టీ సభ్యులు నగర కమిటీ సభ్యురాలు వరలక్ష్మి ఏసు వై శీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గళమై నినదించిన నాయకుడ దాస్యం ప్రణయ్ భాస్కర్

**హనుమకొండ:** మాజీ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ శాసనసభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.బాలసముద్రం - బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోదాస్యం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా మొదట వారి చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షంగా పోరాడిన నేత ప్రణయన్న అని కొనియాడారు.అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ వాణి ని వినిపించిన తెలంగాణ బిడ్డ, ఓరుగల్లు ముద్దుబిడ్డ ప్రణయ్ భాస్కర్ ని గుర్తు చేశారు.ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనలో ముందుకెళ్తున్నామని అన్నారు.తెలంగాణపై ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎలుగెత్తిన నికార్సైన తెలంగాణ ఉద్యమకారుడు ప్రణయ్ అన్న అని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.వారు చూపిన బాటలోనే నడుస్తూ... స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో రాజీనామాకు సైతం వెనకాడకుండా పోరాటం చేయడం జరిగింది.మలిదశ ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ప్రణయ్ అన్న సేవలను కొనియాడారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు రుణపడి, ఉమ్మడి జిల్లా వరంగల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని సందర్భంగా తెలుపుతున్నాను . అనంతరం ప్రణయ్ భాస్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా.... పద్మాక్షమ్మ గుట్ట వద్ద ఉన్న లెప్రస్ కాలనీ, కుమార్ పల్లి మార్కెట్, ఫాతిమానగర్ దగ్గర ఉన్న హౌస్ ఆఫ్ జాయ్, వడ్డేపల్లి చౌరస్తాలోని ప్రణయ్ మార్గ వద్ద, వడ్డేపల్లిలోని ప్రణయ్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు, ఆహార పదార్థాలు అందజేశారు.



# ఘనంగా మొహర్రం వేడుకలు

**మహబూబాబాద్:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బేతోలులో మొహర్రం వేడుకల్లో భాగంగా ఉర్సుగుట్టపై పీరీల మట్టిలకు ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. బేతోలు గ్రామంలోని గుట్ట పై ఉన్న మహబూబ్ సుభాని దర్గా వద్ద మరియు పీరీల కొట్టం లో ఉన్న అగ్నిగుండం చుట్టూ మటికిలతో తిరుగుతూ గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు. సుఖ: సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. బేతోలు గ్రామ శివారులోని ఉన్న భజన తండా. మాన్సింగ్ తండా. చంద్రనగర్ కాలనీలలో పీరీలను ఊరేగి స్తుండగా భక్తులు రంగుల దట్టీలు.



కుడకలు. బెల్లం. ఊదు. కానుకలు సమర్పించారు. చివరి రోజుబేతోలు గ్రామంలో సోమవారం మొహర్రం (షహదత్) నిర్వహిస్తారని ముస్లిం మత పెద్దలు తెలిపారు.ఆయా వేడుకల్లో ముస్లిం మత పెద్దలు. మొహర్రం కమిటీ సభ్యులుషేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ మొయినుద్దీన్. షేక్ మైబు. షేక్ షేక్అలీ. షేక్ జబ్బర్ మియా. షేక్ మదర్. షేక్ ఖాదర్ బాబా. షేక్ పాషా. షేక్ జావిద్. షేక్ లతీఫ్. షేక్ బాల్ సైదు. ఖాజా పాషా. షేక్ నజీర్. షేక్ ఫకీర్. షేక్ యాకూబ్ మియా. షేక్ జానీ మియా పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట 22వ వార్షికోత్సవం

**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట 22వ వార్షికోత్సవము లయన్ ఇంద్రసేనారెడ్డి గుర్రం అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి లయన్ మందడి ఉదయ్ రెడ్డి ఇన్స్టలేషన్ చైర్పర్సన్ గా వ్యవహరించడం జరిగింది. నూతనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షునిగా లయన్ గాలయ్య బోయ, కార్యదర్శిగా లయన్ డాక్టర్ భాస్కరరావు పనకంటి, కోశాధికారిగా లయన్ మహ్మద్ ఉస్మాన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. వీరిని లయన్ రఘుపతి నీతి ఇన్సులేషన్ ఆఫీసర్ గా వ్యవహరించి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా లయన్ మోహన్ రావు తీగల, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ రామన్నపేట రూరల్ క్లబ్ పనితీరును ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ





అల్పాహార వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు, పర్మనెంట్ ప్రాజెక్టులు నెలకొల్పాని తెలియ జేసినారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కోశాధికారి, వివిధ క్లబ్బుల సభ్యులు పాల్గొనడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులను లయన్స్ క్లబ్ రామన్నపేట చార్టర్ మెంబర్స్ ను, నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి మిగతా మెంబర్స్ లను సన్మానం చేయడం జరిగింది.

# డబుల్ సెంచరీ కొట్టి తీరుతా ఇంగ్లండ్‌కు సూర్యవంశీ వార్నింగ్

14 ఏళ్ల వయసులోనే స్టార్‌డమ్ సంపాదించాడు వైభవ్ సూర్యవంశీ. అండర్-19లో ఆడుతూ వెలుగులోకి వచ్చిన ఈ యువ బ్యాటర్.. ఐపీఎల్-2025తో ఓవర్‌నైట్ స్టార్‌గా అవతరించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన సూర్యవంశీ.. 7 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 252 పరుగులు చేశాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్ కొట్టాడు. 35 బంతుల్లోనే సెంచరీ బాది పాత రికార్డులకు పాతర వేశాడు. అక్కడితో ఆగని వైభవ్.. ఇంగ్లండ్ టూర్‌లో భారత అండర్-19 జట్టుకు ఆడుతూ 52 బంతుల్లోనే మెరుపు శతకం బాదాడు. 10 ఫోర్లు, 7 సిక్సులు బాదిన సూర్యవంశీ.. 78 బంతుల్లో 143 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. అలాంటోడు ప్రత్యర్థులకు మరోమారు హెచ్చరికలు జారీ చేశాడు. ఇంతకీ వైభవ్ ఏమన్నాడంటే..గిల్ స్ఫూర్తితో ..యూత్ వన్డే క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన ప్లేయర్‌గా నిలవడంపై వైభవ్ సూర్యవంశీ స్పందించాడు. రికార్డు సృష్టించినట్లు తనకు తెలియదని అన్నాడు. 'నేను రికార్డు సృష్టించాననే విషయం నాకే తెలియదు. 100 మార్క్‌ను అందుకున్నాక మా టీమ్ మేనేజర్ అంకిత్ ఈ విషయం చెప్పారు. నెక్స్ట్ మ్యాచ్‌లో డబుల్ సెంచరీ కొట్టాలని అనుకుంటున్నా. తప్పకుండా 50 ఓవర్లు బ్యాటింగ్ చేసి 200 మార్క్‌ను అందుకోవాలని భావిస్తున్నా. నేను ఎంత ఎక్కువగా పరుగులు చేస్తే అది టీమ్‌కు అంత మంచి చేస్తుంది' అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు. టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తనకు స్ఫూర్తి అని పేర్కొన్నాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో గిల్ బ్యాటింగ్ అదిరిపోయిందని,




అతడిలా భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలని అనుకుంటున్నానని తెలిపాడు. మరింత నిబద్ధత, క్రమశిక్షణతో బ్యాటింగ్ చేయాలని భావిస్తున్నానని వ్యాఖ్యానించాడు.

# మేమేం పిచ్చోళ్లం కాదు.. ఇంగ్లండ్ కోచ్ షాకింగ్ కామెంట్స్

బజ్‌బాల్ క్రికెట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ వస్తోంది ఇంగ్లండ్. టెస్టులను టీ20లు మార్చేసిన స్టోక్స్ సేన.. రిజల్ట్ రాబట్టాలనే ఉద్దేశంతో ఆడుతోంది. బాదుడు మంత్రంతో వార్‌ను వన్ సైడ్ చేస్తోంది. అయితే బజ్‌బాల్ ఫార్ములా వాళ్లకు బెడిసికొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీంతో ఈ ఫార్ములా విషయంలో వాళ్లు రివర్స్ గేర్ వేయడం కూడా చూస్తున్నాం. ఇప్పుడు అదే జరిగేలా ఉంది. భారత్‌తో జరుగుతున్న ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో ఓటమి అంచున ఉంది ఇంగ్లండ్. 608 పరుగుల లక్ష్య ఛేదనలో 72 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. దీంతో ఆ జట్టు బజ్‌బాల్‌ను ప్రయోగిస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.డ్రా అయితే. .ఇంగ్లండ్ బజ్‌బాల్ ఫార్ములాను ఉపయోగించే ధైర్యం చేస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై ఆ టీమ్ అసిస్టెంట్ కోచ్ మార్కస్ ట్రెస్కోథిక్ తాజాగా స్పందించాడు. తామేమీ పిచ్చోళ్లం కాదని.. డ్రా ధ్యేయంగా ఆడతామని స్పష్టం చేశాడు. తాము ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆడాలని అనుకుంటామని, ఎడ్జ్‌బాస్టన్‌లోనూ అదే విధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపాడు. భారత్



సంధించిన లక్ష్యాన్ని అందుకోవడం చాలా కష్టమని.. ఒక్కరోజులో 550 పరుగులు చేయడం మామూలు విషయం కాదన్నాడు ట్రెస్కోథిక్. మొదటి 15 ఓవర్ల ఆట తర్వాతే మ్యాచ్ ఎలా ముందుకు సాగుతుందనేది తెలుస్తుందని, పిచ్ ప్రవర్తించే తీరును బట్టి తమ బ్యాటర్లు ఆడతారని క్లారిటీ ఇచ్చాడు. ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్ డ్రా అయితే తమకు సంతోషమేనని పేర్కొన్నాడు. అయితే తమ బ్యాటర్లు పోరాటం మాత్రం ఆపబోరని వ్యాఖ్యానించాడు.

# బజ్‌బాల్‌కు భయపడిన గిల్ ఇంత చేసినా తప్పని తిట్లు

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో విజయం ముంగిట నిలుచుంది భారత్. రెండో ఇన్నింగ్స్‌లో 427 పరుగులు చేసిన టీమిండియా.. 608 పరుగుల లక్ష్యాన్ని సెట్ చేసింది. ఆ తర్వాత ఛేదనకు దిగిన ఇంగ్లండ్ నాలుగో రోజు ఆట ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 72 పరుగులతో ఉంది. ఇంకా ఒక రోజు మిగిలి ఉంది. ఐదో రోజు భారత్ విజయానికి 7 వికెట్లు కావాలి. అదే ఆతిథ్య జట్టు నెగ్గాలంటే ఇంకా 536 పరుగులు చేయాలి. ఇప్పటికే క్రాలే, డకెట్, రూట్ ఔటైన నేపథ్యంలో ఇంగ్లండ్ డ్రా చేసుకున్నా గొప్పే అనుకుంటోంది. ఓటమి బారి నుంచి ఎలా తప్పించుకోవాలా? అని ఆలోచిస్తోంది. ఈ పరిస్థితుల్లో స్టోక్స్ సేనను చూసి భారత కెప్టెన్ టెన్షన్ పడటం చర్చనీయాంశంగా మారింది.ఎందుకింత భయం?ఇన్నింగ్స్ డిక్లరేషన్ విషయంలో టీమిండియా నయా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. భారత ఆధిక్యం 500 దాటినా అతడు డిక్లేర్ చేయలేదు. 600 మార్క్‌ను అందుకున్నాకే డిక్లేర్ చేసి.. ఇంగ్లండ్‌ను ఛేదనకు ఆహ్వానించాడు గిల్. దీంతో అతడు ఎందుకు ఇంత డిఫెన్సివ్ మైండ్‌సెట్‌తో ఆలోచిస్తున్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. బజబాల్‌కు ఎందుకింత భయపడుతున్నాడని క్వశ్చన్ చేస్తున్నారు.డ్రా అయితే..!ఇంకో అరగంట ముందు డిక్లేర్ చేసి ఉంటే సిరాజ్-ఆకాశ్‌దీప్‌కు మరిన్ని ఓవర్లు బౌలింగ్ చేసేందుకు లభించేవని.. తద్వారా ఇంకో ఒకట్రెండు వికెట్లు తీసేందుకు అవకాశం దక్కేదని నెటిజన్స్ అంటున్నారు. ఆట ఐదో రోజు వర్షం కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పూర్తి ఓవర్లు సాధ్యం కాకపోవచ్చు. ఈ కారణంగా ఒకవేళ మ్యాచ్ డ్రా అయితే దానికి గంభీర్, టీమ్ మేనేజ్‌మెంట్ బాధ్యత తీసుకుంటారా? అని నెటిజన్స్ నిలదీస్తున్నారు. అయితే మరికొందరు మాత్రం గిల్ చేసింది కరెక్ట్ అని.. ఇంగ్లండ్‌కు ముకుతాడు వేయాలంటే కొండంత స్కోరు సెట్ చేసి, అటాక్ చేయాలని చెబుతున్నారు. పరుగులు పోయినా ఫర్వాలేదు.. వికెట్లు తీయడమే ధ్యేయంగా అగ్రెసివ్ అప్రోచ్‌తో భారత్ ముందుకెళ్లాలని సూచిస్తున్నారు. వరుస సెంచరీలతో అదరగొడుతున్న కెప్టెన్‌ను ఈ విషయంలో అనవసరంగా విమర్శించొద్దని కోరుతున్నారు.




# ఒక్కరోజే రూ.735 కోట్ల లాభం

## - భారతీయ మార్కెట్లలో జేన్ స్ట్రీట్ అక్రమాలు అన్నీఇన్నీ కావు



**న్యూఢిల్లీ/ముంబై**, భారతీయ మార్కెట్లలో అమెరికాకు చెందిన ప్రొప్రైటరీ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ గ్రూప్ పాల్పడిన అక్రమాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. జేన్ స్ట్రీట్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఎస్క్రో ఖాతాలో అక్రమంగా ఆర్జించిన రూ.4,843 కోట్ల లాభాలను డిపాజిట్ చేయాలని కూడా ఆ కంపెనీని సెబీ ఆదేశించిన సంగతీ విదితమే. అయితే ఓ సంస్థకు ఈ స్థాయిలో జరిమానా పడటం సెబీ చరిత్రలోనే ఇది తొలిసారి. ఇక సెబీ బయటపెడుతున్న వివరాల్లో జేన్ స్ట్రీట్ ఎలా వేల కోట్ల రూపాయలను ఆర్జించిందో తెలియవస్తుంటే.. మన వ్యవస్థలో సరిదిద్దాల్సిన లోపాలు ఎన్నున్నాయో అర్థమవుతున్నదిప్పుడు. గత ఏడాది జనవరిలో ఓ రోజైతే ఏకంగా రూ.735 కోట్ల లాభాన్ని జేన్ స్ట్రీట్ జేబులో వేసుకున్నది మరి.ఇదీ సంగతి.2024 జనవరి 17న జేన్ స్ట్రీట్.. బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్, దాని కంపోనెంట్స్‌లో మునుపెన్నడూ లేనివిధంగా ఓ సరికొత్త 'ఇంట్రా-డే ఇండెక్స్ మ్యానిపులేషన్' స్కీంను తెచ్చి ఇండెక్స్ ఆప్షన్స్ నుంచి పెద్ద ఎత్తున లాభాలను గడించిందని సెబీ దర్యాప్తులో తేలింది. నాడు బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 46,573 .95 వద్ద ముగిసింది. మునుపటి రోజు (జనవరి 16) ముగింపు (48,125.10 )తో పోల్చితే నష్టాలను చవిచూసింది. అయితే ఇందుకు కారణం అంతా 16న మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రకటించిన ఆర్థిక ఫలితాలు నిరాశపర్చడమే అనుకున్నారు. కానీ దీని వెనుక జేన్ స్ట్రీట్ అనుసరించిన రెండు దశల వ్యూహాలున్నాయని, అందువల్లే 17న కొద్ది గంటల ట్రేడింగ్‌లోనే అది రూ.734.93 కోట్ల నికర లాభాలను పొందినట్టు సెబీ గుర్తించింది. నాడు ఉదయాన్నే క్యాష్/ఫ్యూచర్స్ మార్కెట్లలో బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్‌లోని రూ.4,370 కోట్ల విలువైన స్టాక్స్‌ను జేన్ స్ట్రీట్ కొన్నది. ఈ పరిణామం సూచీలో కృత్రిమ పెరుగుదలకు దారితీసింది. దీంతో అప్పటిదాకా నష్టాల్లో కదలాడుతున్న మార్కెట్.. రికవరీ అవుతున్నదన్న తప్పుడు సంకేతాలు మదుపరులలోకి వెళ్లాయి.ఇదే సమయంలో చౌకగా కొనుగోలు ఆప్షన్స్‌ను, ఖరీదైనవిగా అమ్మకపు ఆప్షన్లను పెట్టడం ద్వారా బడా బ్యాంకుల షేర్లుండే నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఆప్షన్స్‌లో రూ.32,114.96 కోట్ల బేరిష్ పొజిషన్లను జేన్ స్ట్రీట్ ప్రభావవంతంగా నిర్మించగలిగింది. అయితే ఆ తర్వాత కాసేపటికే తమవద్ద ఉన్న దాదాపు అన్ని స్టాక్స్‌ను జేన్ స్ట్రీట్ అమ్మేసింది. దీంతో పెద్ద ఎత్తున జరిగిన అమ్మకాలు.. కంపోనెంట్ స్టాక్స్, ఇండెక్స్‌లో ధరల పతనానికి దారితీసింది. సూచీ పడిపోయింది. ఈ సమయంలో జేన్ స్ట్రీట్ గ్రూప్ సైతం ఇంట్రా-డే క్యాష్/ఫ్యూచర్స్ మార్కెట్ ట్రేడింగ్‌లో నష్టాలను అందుకున్నది. అయినప్పటికీ ఇండెక్స్ ఆప్షన్స్ నుంచి వచ్చిన లాభాలు ఈ నష్టాల కంటే చాలాచాలా ఎక్కువని సెబీ చెప్తున్నది. ఇలా 2023 జనవరి నుంచి 2025 మే వరకు దేశంలోని వివిధ మార్కెట్ సెగ్మెంట్లలో మొత్తం రూ.36,671 కోట్ల నికర లాభాలను జేన్ స్ట్రీట్ అందుకోవడం గమనార్హం.ఐఐటీ విద్యార్థికి రూ.4.3 కోట్ల జీతంభారతీయ డెరివేటివ్స్ మార్కెట్‌లో అధునాతన అల్గారిథమిక్ ట్రేడింగ్ ద్వారా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన జేన్ స్ట్రీట్ సంస్థ.. ఓ ఐఐటీ మద్రాస్ విద్యార్థికి ఏకంగా రూ.4.3 కోట్ల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేయడం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఐఐటీ మద్రాస్ ప్లేస్‌మెంట్ సీజన్‌లోనే ఇది అత్యధికం కావడం గమనార్హం. అయితే మ్యాథమెటిక్స్, ప్రోగ్రామింగ్, రియల్-టైం డెసిషన్-మేకింగ్‌లో అడ్వాన్స్‌డ్ నైపుణ్యాలున్నవారికి ఆ కంపెనీ ఎందుకింత పెద్దపీట వేస్తున్నదనడానికి కూడా ఈ ఆఫర్ అద్దం పడుతున్నదిప్పుడు. ఎంఐటీ, హార్వర్డ్, కేంబ్రిడ్జ్, ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, ప్రిన్స్‌టన్ వంటి అంతర్జాతీయ ప్రముఖ యూనివర్సిటీల నుంచి ఎక్కువగా జేన్ స్ట్రీట్ నియామకాలు చేపడుతున్నది. భారత్‌లోనైతే ఐఐటీల నుంచి ఉద్యోగులను తీసుకుంటున్నది. ఇక సాధారణంగా జేన్ స్ట్రీట్ ఇంటర్వ్యూ ప్రక్రియ క్వాంటిటేటివ్ సమస్యల పరిష్కారం, కోడింగ్ సవాళ్లు, చురుకుదనం తదితర అంశాలపై ఆధారపడి ఉంటుంది.సెబీకి సహకరిస్తాం: జేన్ స్ట్రీట్

# పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ తగ్గిన బంగారం ధరలు

భారత స్త్రీలకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎంత బంగారం ఉన్నా.. ఇంకా కావాలనే అంటారు. ఇక, శుభకార్యాల్లో కూడా బంగారం కీలక పాత్ర పోషిస్తూ ఉంటుంది. జనం పెట్టుబడులకు కూడా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటు చేసుకున్న పరిణామాలతో గత కొద్ది రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోయాయి. నేడు మాత్రం బంగారం కొనాలనుకునే వారికి ఊరట లభించింది. బంగారం ధరలు తగ్గాయి.హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు..హైదరాబాద్‌లో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,730 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,500 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది.



10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 98,720 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90,490 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,050 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.వెండి ధరలు..మొన్నటి వరకు బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత పెరుగుతూ పోయాయి. క్యారెట్ల బంగారంకానీ, ఈ రోజు వెండి ధరలు కూడా తగ్గాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12,000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 11,990 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,19,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఐటీఆర్ గడువు మళ్లీ పొడిగింపు? ఇదే కారణం

## పన్ను

ఆదాయపు పన్ను రిటర్న్‌ల దాఖలు గడువును మరోసారి పొడిగించాలని పన్ను నిపుణులు కోరుతున్నారు. 2025 సెప్టెంబర్ 15 వరకు గడువు ఉన్నప్పటికీ, కొన్ని కీలకమైన యుటిలిటీలు ఇంకా అందుబాటులోకి రాకపోవడం, సిస్టమ్ సమస్యలు కొనసాగుతుండటంతో గడువును పొడిగించాలని కోరుతున్నారు. నాన్-ఆడిట్ కేసులకు సెప్టెంబర్ 30 వరకు, ఆడిట్ కేసులకు నవంబర్ 30 వరకు గడువును పొడిగించాలని నిపుణులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు మే నెలలో నాన్-ఆడిట్ కేసులకు ఆదాయపు పన్ను రిటర్న్‌ల దాఖలుకు గడువు తేదీని 2025 సెప్టెంబర్ 15గా ప్రకటించింది.అయితే, అసెస్‌మెంట్ సంవత్సరం 2025-26కు సంబంధించిన ముఖ్యమైన రిటర్న్ ఫైలింగ్ యుటిలిటీ 7 ఇంకా అందుబాటులో లేవు. దీనితో చాలా మంది ట్యాక్స్ పేయర్లు అయోమయంలో ఉన్నారు. అంతేకాకుండా, ఫైనాన్స్ యాక్ట్, 2025లోని నిబంధనలను ప్రతిబింబించేలా ఉండాల్సిన 2021-22, 2022-23కి సంబంధించిన అప్‌డేటెడ్ రిటర్న్ యుటిలిటీలు కూడా ఇంకా




రావాల్సి ఉంది. పన్ను ఆడిట్ కేసులు కొనసాగడానికి వీలులేని కీలకమైన ఆడిట్-సంబంధిత ఫారమ్‌లు విడుదల కాకపోవడం కూడా జాప్యానికి కారణమవుతోంది'కంప్లయన్స్ క్యాలెండర్ చాలా క్లిష్టంగా ఉంది. సిస్టమ్ సంసిద్ధత పూర్తి కాలేదు' అని ఒక సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ అన్నారు. పన్ను చెల్లించడానికి సిద్ధంగా ఉన్న పన్ను చెల్లింపుదారులు బ్యాకెండ్ వైఫల్యాల కారణంగా బాధపడకూడదు. డిపార్ట్‌మెంట్ దీనిని గుర్తించి, నిజాయితీగా ఫైల్ చేసేవారి నుంచి భారాన్ని తొలగించాలన్నారు. చాలా మంది పన్ను నిపుణులు ఇప్పుడు ఫైలింగ్ గడువును నాన్-ఆడిట్ కేసులకు సెప్టెంబర్ 30, 2025 వరకు, ఆడిట్ కేసులకు నవంబర్ 30, 2025 వరకు పొడిగించాలని కోరుతున్నారు. గతంలో ఇచ్చిన గడువులను, ఆచరణాత్మక సమస్యలను వారు గుర్తు చేస్తున్నారు.

# మ్యూచువల్ ఫండ్స్ లో మరో 18 పథకాలు.. సబ్స్క్రిప్షన్ షురూ.

ప్రస్తుతం 18 మ్యూచువల్ ఫండ్ కొత్త పథకాలు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి వచ్చాయి. కోటక్ నిఫ్టీ 200 క్వాలిటీ 30 ఇండెక్స్ ఫండ్, కోటక్ నిఫ్టీ ఏఏఏ బాండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్చి 2028 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూలై 7, 2025తో ముగుస్తాయి. ఐసీఐసీఐ ప్రూ నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్, గ్రోవ్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ వరుసగా జూలై 14, జూలై 16 తేదీల్లో ముగుస్తాయి. హెచ్‌డీఎఫ్‌సీ ఇన్నోవేషన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ జూలై 11వ తేదీతో ముగుస్తుంది.నిప్పన్ ఇండియా ఎంఎన్‌సీ ఫండ్, సుందరం మల్టీ-ఫాక్టర్ ఫండ్ రెండూ జూలై 16వ తేదీతో ముగుస్తాయి. ముగుస్తాయి. ఎడెల్‌వైజ్ ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్ఓఎఫ్, ఇన్వెస్కో ఇండియా ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్ఓఎఫ్ జూలై 15, జూలై ఓవర్‌నైట్ ఫండ్, యూనియన్ లో డ్యూరేషన్ ఫండ్ అనే రెండు డెట్ ఫండ్‌లు సబ్‌స్క్రిప్షన్ ముగుస్తాయి. బజాజ్ ఫిన్‌సర్వ్ స్మాల్ క్యాప్ ఫండ్, ట్రస్ట్‌ఎంఎఫ్ మల్టీ క్యాప్ ఫండ్, జేఎం లార్జ్ %డ% మిడ్ క్యాప్ ఫండ్ అనే మూడు డైవర్సిఫైడ్ ఫండ్‌లు వరుసగా జూలై 11, జూలై 14, జూలై 18 తేదీల్లో ముగుస్తాయి. మ్యూచువల్ ఫండ్ సంస్థలు తమ పోర్ట్‌ఫోలియో శ్రేణిని పూర్తి చేసేందుకు కొత్త ఫండ్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఇండెక్స్ ఫండ్స్: కోటక్ నిఫ్టీ 200 క్వాలిటీ 30 ఇండెక్స్ ఫండ్, కోటక్ నిఫ్టీ ఏఏఏ బాండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్చి 2028 ఇండెక్స్ ఫండ్ జూలై 7న ముగుస్తాయి.ఐసీఐసీఐ ప్రూ నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్ ఫండ్, గ్రోవ్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ వరుసగా జూలై 14, జూలై 16 తేదీల్లో ముగుస్తాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పవన్ కళ్యాణ్ ప్యాంట్ వేసుకున్న అకీరా..

# ట్రోల్ చేస్తున్న నెటిజన్స్



ఈ మధ్య సెలబ్రిటీలకి సంబంధించిన ప్రతి విషయాన్ని చాలా క్లీన్‌గా అబ్జర్వ్ చేయడం, వాటిపై ఏదో రకమైన ట్రోలింగ్ చేస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఇప్పుడు అకీరాని ట్రోల్ చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది.ఇటీవల ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఇద్దరు కుమారులు అకీరా నందన్, మార్క్ శంకర్లతో కలిసి అధికార పర్యటన కోసం మంగళగిరికి వెళ్లారు. అయితే ఈ పర్యటనలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ మాత్రం పవన్ కాదు, ఆయన పెద్ద కుమారుడు అకీరా నందన్ అయ్యాడు.పవన్ పక్కన నిల్చున్న అకీరాను చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు.అకీరా లుక్ అచ్చం పవన్ కళ్యాణ్‌ను తలపించడంతో ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఒక్క హైట్ ఎక్కువగా ఉన్నప్పటికీ, ఫేస్ కట్స్, స్టైల్, నడక, హెయిర్ స్టైల్ అన్నీ పవన్ కళ్యాణ్‌ను గుర్తు చేసేలా ఉన్నాయంటూ మురిసిపోయారు.. రీసెంట్‌గా విడుదలైన హరి హర వీరమల్లు టీజర్‌లోని పవన్ లుక్స్‌ను చూసినప్పుడు 'ఇందులో అకీరా నటించాడేమో' అని అనుకునేలా ఇద్దరి మధ్య ఉన్న పోలికలు ఉన్నాయి. అకీరా స్టైల్, ఫిజిక్, బాడీ లాంగ్వేజ్ అన్ని కూడా యంగ్ పవన్ స్టైల్‌ను రిఫ్లెక్ట్ చేస్తున్నాయి. సింపుల్ లుక్‌లోనే అట్రాక్ట్ చేస్తున్న అకీరా.. మ్యూజిక్, ఫైట్స్, మార్షల్ ఆర్ట్స్‌లోనూ ప్రావీణ్యం సాధిస్తున్నాడు. జపనీస్ ఆర్ట్ బో స్టాఫ్, కరాటే, బాక్సింగ్‌లతో పాటు వయోలిన్‌లోనూ మంచి నైపుణ్యం కలిగి ఉన్నాడని సమాచారఅకీరా వెండితెర ఎంట్రీపెఈ పర్యటనలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ మాత్రం _ ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వకపోయినా, ఆయన అభిమానులు మాత్రం అకీరా త్వరలో వెండితెర ఎంట్రీ ఇవ్వడం ఖాయం అంటున్నారు. అయితే ఇదే సమయంలో కొందరు యాంటి ఫ్యాన్స్ అకీరాని ట్రోల్స్ చేస్తూ ఉన్నారు. ఇటీవల పవన్‌తో మెరిసిన అకీరా ఆ సమయంలో తన తండ్రి ప్యాంట్ వేసుకొని వచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో పవన్ కళ్యాణ్ వేసుకున్న ప్యాంట్‌ని కప్‌బోర్డ్ నుండి తీసుకొని అకీరా వేసుకొని వచ్చాడంటూ కొందరు ట్రోల్ చేస్తున్నారు. అయితే దీనికి మెగా ఫ్యాన్స్ గట్టిగానే బదులు ఇస్తున్నారు. అవి రెండు సేమ్ మోడల్ ఉన్నా కలర్ కాస్త తేడా ఉంది. అంతేకాదు ఇద్దరి సైజులు వేరు కూడా. కాస్త తెలుసుకొని మాట్లాడితే బాగుంటు దంటూ గట్టి వార్నింగ్‌లు ఇస్తున్నారు.

## అమెరికాలో ల్యాండ్ అయిన అల్లు అర్జున్..

# లుక్ మాములుగా లేదుగా.

పాన్ ఇండియా స్టార్‌గా మారిన అల్లు అర్జున్ ఇప్పుడు తన కెరీర్‌ని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడు. పుష్ప చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బన్నీ, పుష్ప 2: ది రూల్ సినిమాతో బాక్సాఫీస్ దుమ్ములేపేసాడు. గంధపు చెక్కల స్మగ్లర్ "పుష్పరాజ్" పాత్రకు అతనికి జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు రావడం ఆయన క్రేజ్‌ను మరింత పెంచింది. ఇప్పుడు ఈ స్టార్ హీరో తన మార్కెట్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లేందుకు మాస్ డైరెక్టర్ అట్లీతో కలిసి ఓ భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌కు సైన్ చేశాడు. ఈ చిత్రం బన్నీ కెరీర్‌లోనే యూనిక్ ప్రాజెక్ట్‌గా నిలవబోతోందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.ఇక తాజాగా అల్లు అర్జున్ అమెరికాలోని ఫ్లోరిడా, టాంపా నగరానికి చేరుకొని, అక్కడ జరిగే 2025 సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఆయనకు నాట్స్ పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ముందు అల్లు అర్జున్ మాట్లాడే అవకాశం ఉండటం, అభిమానుల్లో ఉత్సాహం రేకెత్తిస్తోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలో పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొంటారు. అయితే అల్లు అర్జున్‌కి అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో కూడా విశేషమైన ఫ్యాన్ బేస్ ఉంది.



ఇప్పుడు లాంటి ప్లాట్‌ఫామ్‌పై ప్రత్యక్షంగా అభిమానులను కలవడం వల్ల ఆయన భవిష్యత్ చిత్రాలకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.షారుఖ్ ఖాన్‌తో జవాన్ వంటి బ్లాక్ బస్టర్ ఇచ్చిన అట్లీ..అల్లు అర్జున్‌తో భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం పాన్ వరల్డ్ సినిమాగా మారుతుందని చెప్పుకొస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లోనే తొలిసారి మాస్ మేనరిజంతో పాటు టెక్నికల్ ట్రీట్ కూడా ఇస్తుందని విశ్వసిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో బన్నీ సరసన దీపిక పదుకొణె కథానాయికగా నటిస్తుంది.

# నాని తప్పించుకున్నాడు నితిన్ బలి అయ్యాడు

నేచురల్ నాని ఇప్పుడు ఇండస్ట్రీలో టాక్ ఆఫ ది టౌన్‌గా మారాడు. ఆయన ఏది ముట్టుకున్నా బంగారమే అవుతుంది. హీరోగా, నిర్మాతగా వంద శాతం స్ట్రైక్ రేట్‌తో దూసుకుపోతు న్నాడు. అయితే ఇటీవల వచ్చిన తమ్ముడు చిత్రం కథ ముందుగా నాని దగ్గరకు రాగా, దానిని రిజెక్ట్ చేయడంతో నితిన్ వద్దకు వెళ్లింది. నితిన్ ప్రధాన పాత్రలో రూపొందిన తమ్ముడు డిజాస్టర్ తెచ్చుకోవడంతో నాని సేఫ్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు."తో మొదటి విజయం అందుకున్న వేణు శ్రీరామ్, 'వకీల్ సాబ్'తో స్టార్ డైరెక్టర్ల లిస్టులోకి చేరిపోయారు. అయితే ఆ తర్వాత ఆయన తయారుచేసిన స్క్రిప్ట్ 'తమ్ముడు'ను తొలుత నానికి వినిపించారు. కానీ నాని దాన్న తిరస్కరించారు. కథలో ఏదో తేడా ఉందన్న అభిప్రాయంతో నాని ఈ ప్రాజెక్ట్‌కి నో చెప్పినట్టు సమాచారం.నాని రిజెక్ట్ చేసిన కథకి నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఈ మూవీ దిల్ రాజు నిర్మాణంలో సెట్స్‌పైకి వెళ్లింది. కానీ తమ్ముడు చిత్రం విడుదల తర్వాత నెగెటివ్ టాక్, సోషల్ మీడియా ట్రోలింగ్, బాక్సాఫీస్ పరాజయం అన్నీ ఒకేసారి ఎదురయ్యాయి. దీంతో నితిన్ కథల ఎంపికపై కూడా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. "నాని నో చెప్పిన కథతో నితిన్ ఎందుకు రిస్క్ తీసుకున్నారు?" అని ప్రేక్షకులు ఆలోచిస్తున్నారు. ఇక్కడే మళ్ళీ మరో ఇంట్రెస్టింగ్ ట్విస్ట్ ఉంది. నితిన్ చేయబోయే తదుపరి చిత్రం 'ఎల్లమ్మ', ఇది కూడా నాని తిరస్కరించిన కథే. ఇప్పుడు ఈ సినిమాకు బలగం వేణు దర్శకత్వం వహిస్తుండగా, నిర్మాత దిల్ రాజు.దీంతో ఈ సినిమాపై కూడా అభిమానుల్లో చర్చ మొదలైంది.తమ్ముడు




సినిమా టాక్‌తో నాని కథల ఎంపికలో చూపిన తెలివి అద్భుతం అంటూ ప్రశంసిస్తున్నారు. నితిన్, దిల్ రాజు కథల ఎంపికపై విమర్శలు వస్తున్నాయి. ఒకప్పుడు దిల్ రాజు సినిమా నిర్మిస్తున్నారు అంటే అది 100 శాతం హిట్ అనే నమ్మకం చిత్ర పరిశ్రమలో, అభిమానుల్లో ఉండేది. కానీ ఇటీవల దిల్ రాజు కథల జడ్జిమెంట్ విషయంలో ట్రాక్ తప్పుతున్నారు. ఫ్యామిలీ స్టార్, థాంక్యూ, గేమ్ ఛేంజర్, తాజాగా తమ్ముడు చిత్రాలు ఊహించని డిజాస్టర్స్ అయ్యాయి. ఇటీవల ఆయనకి ఊరటనిచ్చిన అంశం సంక్రాంతికి వస్తున్నాం చిత్రం మాత్రమే. తమ్ముడు చిత్రం ఘోర పరాజయం దిశగా పయనిస్తుండడంతో దర్శకుడు వేణు శ్రీరామ్ గురించి కూడా చర్చ మొదలైంది. కొందరు హీరోలు ఆయనతో సినిమా చేసేందుకు అంత ఆసక్తి చూపడం లేదనే టాక్ కూడా వినిపిస్తుంది.

## టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ హవా మాములుగా లేదుగా..

# అందరు స్టార్ హీరోలు ఆమె వెనకే

ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసిన భామలు ఇప్పుడు ఫేడ్ ఔట్ అయ్యారు. శ్రీలీలనే కాస్త నెట్టుకుంటూ వస్తుంది. ఫ్లాపులు వస్తున్నా కూడా వరుస అవకాశాలు దక్కించుకోవడం విశేషం. అయితే ఇప్పుడు టాలీవుడ్ టాప్ హీరోలు అందరు కూడా ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్‌పైన ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారు. ఈ బ్యూటీ ఇప్పటికే పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రంతో పాటు ప్రభాస్ రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ రెండింట్లో ఒక్క సినిమా హిట్ అయిన నిధి కెరీర్ గ్రాఫ్ మరింత పెరగడం ఖాయంగా చెబుతున్నారు. ఇదిలా ఉంటే నిధి ఖాతాలో మరో టాలీవుడ్ ప్రాజెక్ట్ చేరినట్టు తెలుస్తుంది.మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నవిషయం తెలిసిందే. వీరి కాంబి నేషన్ లో రానున్న సినిమాకు సంబం ధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ప్రీ ప్రొడక్షన్ పనులు అయితే శరవేగంగా సాగుతున్నాయి. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సినిమాలో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. మరో హీరోయిన్‌గా త్రిష ఉంటుందని టాక్ నడుస్తుంది. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్‌గా తెలుస్తుంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులని అలరించే విధంగా ఉంటుందని అంటున్నారు.నిధి అగర్వాల్ 'సవ్యసాచి', 'మిస్టర్ మజ్ను' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాతో ఎప్పుడు అలరిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 30 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్న నిధి అగర్వాల్ . 2019లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఆ తరువాత ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. అయితే నిధికి సరైన బ్రేక్ రాలేదన్న మాట నిజమే. కానీ ఆమె చేతిలో ఉన్న ప్రస్తుత ప్రాజెక్ట్స్ చూస్తుంటే, ఈ ఏడాది ఆమెకు టర్నింగ్ పాయింట్ అవుతుందనే నమ్మకం ఇండస్ట్రీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. నటన, అం దం, ఫిజిక్ అన్ని ఉన్నా అదృష్టం ఎప్పుడు వరిస్తుంది అన్నదే ప్రశ్న. అయితే ఈ ఏడాది నిధికి గుడ్ టైం స్టార్ట్ అయ్యిందన్న అభిప్రాయాలులసోషల్ మీడియాలో వినిపిస్తు న్నాయి.



# నాట్స్ సంబరాలు టాంపాలో 'పుష్ప'

ఇంటర్నెట్ డెస్క్: ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) 8వ అమెరికా తెలుగు సంబరాల్లో భాగంగా శనివారం రాత్రి టాంపాలో రెండవ రోజు వేడుకల్లో రప్పా రప్పా సందడి నెలకొంది. నటుడు అల్లు అర్జున్ సంబరాలకు వచ్చిన అతిథులను హుషారెత్తిం చారు. తగ్గేదేలే నినాదంతో సభ జోరుగా సాగింది. నటి శ్రీలీల, నిర్మాత దిల్ రాజు, దర్శకుడు సుకుమార్ కుటుంబ సభ్యులు, ఫరియా అబ్దుల్లాలు కూడా పాల్గొన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్, డిప్యూటీ స్పీకర్ రఘు రామరాజుల చేతుల మీదుగా పలువురికి విశేష సేవా పురస్కారాలు బహూకరించారు. జన్మభూ మి అభివృద్ధికి ప్రవాసులు సహకరించాలని కోరారు. సభల సమన్వయకర్త గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్ లను సత్కరించారు. మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటి సంస్థలో తన హయాంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరిం చారు. అధ్యక్షుడు మందాడి శ్రీహరి అందరినీ కలుపుకుంటూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.స్థానిక ప్రవాసుల సాంస్కృతిక ప్రదర్శన లు మనోహ రంగా సాగాయి. నటుడు సాయికుమార్, దర్శకుడు రాఘవేంద్రరావు, రచయిత చంద్రబ ోస్‌లను సత్కరించారు. పోలీస్ స్టోరీ చిత్రంలో కనిపించే నాలుగో సింహం డైలాగ్‌ను సాయికుమార్ వేదికపై చెప్పగానే ప్రవాసుల కేకలు మిన్నంటాయి. తనకు, సుకుమార్‌కు పోలికలు ఉన్నాయని రాఘవేంద్రరావు చమత్కరించారు. ఆయనకు, తనకు తెల్లగడ్డం



బాగా పెరిగిందని ఛలోక్తులు విసిరిన ఆయన, అడవి రాముడితో తాను, 'పుష్ప'తో సుకుమార్ ఇద్దరం అడవిని నమ్ముకుని స్టార్‌డమ్ తెచ్చుకున్నామని అన్నారు.శనివారం మధ్యాహ్నం పలు సెషన్లు ఏర్పాటు చేశారు. సంబరాల్లో అవధాని నేమాని సోమయాజులు నర్తనశాల వేదికపై అష్టావధానాన్ని నిర్వహించారు. కిభశ్రీ సమన్వయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి, రామజోగయ్య శాస్త్రి, మేడిచెర్ల మురళీ, కళ్యాణ్ చక్రవర్తి, రాయవర్గం విజయభాస్కర్ తదితరులు పాల్గొని అవధానాన్ని రక్తి కట్టించారు. రావణుడదె సంహరించె రాము రణమునన్ అనే సమస్యను కళ్యాణ్ చక్రవర్తి ఇవ్వగా అవధాని సోమయాజులు పూరించారు. డా. గురవారెడ్డి సంతోషమయ జీవనంపై ప్రసంగించారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, అరవింద బాబు, ఏబీవీ వెంకటేశ్వరరావు, బాపిరాజు, కొర్సపాటి శ్రీధర్ రెడ్డి, కూచిభొట్ల ఆనంద్, గనగోని శ్రీనివాస్, జయంత్ చల్లా, కామినేని శ్రీనివాస్, కె.వి.రావు, బండ్ల గణేష్, నవీన్ ఎర్నేని, మన్నవ మోహనకృష్ణ, పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీత విభావరితో వేడుక ముగిసింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861